www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

బుధవారం
29-05-2024

సంపుటి : 01 | సంచిక : 27 | పేజీలు : 08 | వెల : 5/-

తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



V3 NEWS
లక్ష్యం సమాజహితం



Ln. డా॥ కాచం సత్యనారాయణ
M.A,MSW,PGDCJ,LLB


## తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకం

- ఫోన్ ట్యాపింగ్ కేసు అధికారులే చూసుకుంటారు
- కేటీఆర్, హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు సీబీఐ ఎంక్వైరీ అడగటం లేదు
- కీరవాణితో సంగీతం అందెశ్రీ ఇష్టం.. నాకేం సంబంధం
- కాళేశ్వరంపై నిపుణులు ఇచ్చే నివేదికే ఫైనల్
- రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఎక్కడా లేవు
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్



**విశ్వంభర, హైదరాబాద్ :**

తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ అంశం అధికారులు చూసుకుంటున్నారని తెలిపారు. అన్నింటిపై సీబీఐ విచారణ కోరే కేటీఆర్, హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడంలేదనీ.. అలాంటి పనులు చేయనని సీఎం స్పష్టం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర గేయానికి సంగీతం సమకూర్చే బాధ్యత అందెశ్రీకే అప్పగించామని తెలిపారు. కీరవాణి వ్యవహారంతో తనకు సంబంధం లేదన్నారు. ఎవరితో సంగీతం చేయించుకోవాలనేది అందెశ్రీ నిర్ణయానికే వదిలేశామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే పక్క రాష్ట్రం ఏపీలో పోలీసు అధికారులందరినీ ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని గుర్తు చేశారు. మిగతా2లో...



2

## వీడిన సస్పెన్స్...

- తెలంగాణకు సోనియా గాంధీ రాక
- తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు వస్తానని హామీ
- స్వయంగా మీడియాకు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

## పిచ్చోడి చేతిలో రాయిలా తెలంగాణ పరిపాలన

- కాకతీయ తోరణం, చార్మినార్' రాచరిక పోకడా..?
- ఆ చిహ్నాలపై సీఎంకు ఎందుకంత కోపం, చిరాకు?
- రాష్ట్ర గీతంలో ఏముందో సీఎం కేబినెట్‌లో ఎవరికైనా తెలుసా..?
- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం





**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కళాకారుడు ఏలె లక్ష్మణ్ రూపొందించిన రాజముద్రలోని 'కాకతీయ తోరణం, చార్మినార్' రాచరిక పోకడలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. రాష్ట్ర గీతంలో మిగతా2లో...

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసీఆర్!?

### మద్యం వ్యాపారుల వివరాలు కవిత నేరుగా చెప్పింది

- ఢిల్లీ నివాసంలో టీం సభ్యులను పరిచయం చేసింది
- ఢిల్లీ లిక్కర్ పాలసీ, రిటైల్ వ్యాపారం కేసీఆర్‌కు తెలుసు
- కోర్టుకు తెలిపిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- బీఆర్ఎస్‌లో ప్రకంపనలు సృష్టిస్తోన్న ఈడీ నివేదిక





**విశ్వంభర, హైదరాబాద్:**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కీలక మలుపు తిరగబోతుంది. ఇన్ని రోజులు కల్వకుంట్ల ఫ్యామిలీలో కవిత మాత్రమే ఈ కేసులో ఉందని భావించినా.. తాజాగా ఈడీ సంచలన విషయాన్ని బయటపెట్టింది. ఈ కేసు గురించి ఏ టు జడ్ కవిత తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పూర్తిగా తెలుసని కోర్టుకు ఇచ్చిన నివేదికలో తెలిపింది. మద్యం వ్యాపారుల వివరాలు కవిత నేరుగా కేసీఆర్‌కు చెప్పిన్నట్లు ఆధారాలు లభించాయని, మిగతా2లో...

## డేరా బాబా నిర్దోషి..

- ఆయనతో పాటు మరో నలుగురు కూడా..
- ప్రకటించిన పంజాబ్-హర్యానా హైకోర్టు
- అత్యాచారం, హత్య కేసుల్లో క్లీన్ చీట్
- జర్నలిస్ట్ హత్య కేసులో తీర్పు పెండింగ్



2

## నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్‌కు అనుమతి

- బెవరేజ్ కార్పొరేషనే కొత్త బ్రాండ్లకు అనుమతిస్తుంది
- అనుమతుల కోసం నా వద్దకు ఎలాంటి దరఖాస్తు రాలేదు
- సోమ్ డిస్టిలరీస్ ఉత్పత్తులు 22 రాష్ట్రాల్లో ఉన్నాయ్
- బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కొత్త లిక్కర్, బీర్ల బ్రాండ్లకు అనుమతిచ్చింది
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి



2



2

## మోదీ నాన్ స్టాప్ మెడిటేషన్

## ప్రజాభవన్‌కు బాంబ్ బెదిరింపు

- కాసేపట్లో పేలిపోతుందని డయల్ 100 కాల్
- అప్రమత్తమైన సెక్యూరిటీ, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు
- పంజాగుట్ట ఏసీపీ మనోహర్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు
- ఫేక్ కాల్‌గా గుర్తింపు.. పోలీసుల అదుపులో యువకుడు?



**విశ్వంభర, హైదరాబాద్:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసం ఉంటున్న ప్రజా భవన్‌లో బాంబు ఉన్నట్లు ఓ అజ్ఞాత వ్యక్తి 100కు డయల్ చేసి చెప్పాడు. దీంతో వెంటనే రాష్ట్ర పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ పోలీస్ అధికారులను రంగంలోకి దింపింది. మిగతా2లో...

## ఆర్టీఓ ఆఫీసుల్లో ఏసీబీ

- తెలంగాణ వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు
- 12 ఏండ్ల తర్వాత రవాణ కార్యాలయాలపై ఏసీబీ రైడ్
- రవాణా శాఖపై సీఎంకు వరుస ఫిర్యాదులు
- అశ్వారావుపేటలో సీక్రెట్ ఆపరేషన్
- లారీ డ్రైవర్ల వేషంలో వెళ్లి తనిఖీలు
- భారీ మొత్తంలో నగదు సీజ్
- పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక దాడులు చేపట్టింది. మిగతా2లో...



## ఆర్టీఓ @ అవినీతిమయం..

- అక్కడ ప్రతి పనికి ఓ రేటు..
- పైసలియ్యకుంటే.. ఫైల్ పక్కకే..
- నల్లగొండ ఆఫీసులో నిర్వాకం..





**విశ్వంభర, నల్లగొండ బ్యూరో:**

నల్లగొండ నియోజకవర్గానికి చెందిన రాము (పేరు మార్చాం) అనే వాహనదారుడు ఇటీవల సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశారు. సదరు వాహనాన్ని పాత యాజమాని పేరు నుంచి తన పేరు మీదకు మార్చుకునేందుకు ఆర్టీఓ కార్యాలయానికి వచ్చాడు. అయితే సదరు యువకుడు ఉన్నతవిద్యను అభ్యసించి.. సమాజం పట్ల కొంత అవగాహన ఉండడంతో నేరుగా ఆర్టీఓ కార్యాలయానికి వచ్చి వెహికల్ ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది ఈ పేపర్ లేదు.. ఆ పేపర్ లేదు.. అక్కడ సైన్ కావాలి.. ఇక్కడ సైన్ కావాలంటూ వారం రోజుల పాటు ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించినంత పనిచేశారు. మిగతా2లో...



## సార్.. నా బిడ్డను దూరం చేయకండి!

- లీగల్‌గా దత్తత తీసుకొని పెంచుకుంటున్నాం
- పిల్లలను పెంచుకుంటున్న తల్లిదండ్రుల ఆవేదన
- హైదరాబాద్‌లో పసి పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్
- మేడిపల్లి, పీర్జాదిగూడ కేంద్రంలో పిల్లల విక్రయాలు
- 16 మంది పిల్లలను అమ్మేసిన లేడీ ఆర్ఎంపీ



2



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 133 | ₹ 155 |
| స్కిన్ | స్కిన్‌లెస్ |
| ₹225 | ₹256 |

# వీడిన సస్పెన్స్...

**విశ్వంభర, ఢిల్లీ :** ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి... ఇవాళ ప్రత్యేకంగా సోనియా గాంధీతో భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు రావాలని సోనియాగాంధీని ఆయన కోరారు. దీంతో పాటుగా ప్రస్తుతం రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, ఇటీవల ముగిసిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ సరళిపై ఆమెతో చర్చించినట్లు సమాచారం. సోనియాతో భేటీ అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రావాలని సోనియాను ఆహ్వానించానని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు చీఫ్ గెస్ట్ గా పిలవాలని ఇప్పటికే తెలంగాణ కేబినెట్ తీర్మానించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం కృషి చేసిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను ఈ వేడుకలకు ఆహ్వానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడంపై సోనియా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# డేరా బాబా నిర్దోషే..

**విశ్వంభర, పంజాబ్ :** రంజిత్ సింగ్ హత్యకేసులో డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీంత్ రామ్ రహీమ్ సింగ్ (డెరా బాబా)కు భారీ ఊరట లభించింది. ఈ కేసులో డేరా బాబాతో పాటు మరో నలుగురిని పంజాబ్‌హర్యానా హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ సురేష్‌వార్ ఠాకూర్, జస్టిస్ లలిత్ బత్రాతో కూడిన బెంచ్ డేరా బాబా అప్పీల్ పై ఈ తీర్పు వెల్లడించింది. అత్యాచారం కేసు, జర్నలిస్టు రామ్ చందర్ ఛత్రపతి, డేరా నిర్వాహకుడు రంజిత్ సింగ్ హత్య కేసుల్లో డేరాబాబాను నిందితుడిగా పేర్కొంటూ సీబీఐ కోర్టు గతంలో తీర్పు ఇచ్చిన సంగతి తెలసిందే. కాగా దీనిని సవాల్ చేస్తూ డేరాబాబా హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో రంజిత్ సింగ్ హత్యకేసులో డేరాబాబాను న్యాయస్థానం నిర్దోషిగా పేర్కొంది. జర్నలిస్టు ఛత్రపతి హత్య కేసులో కోర్టు ఎలాంటి తీర్పు వెలువరించలేదు.

**డేరా బాబాకు 20 ఏళ్ల జైలు శిక్ష..**

ప్రస్తుతం డేరాబాబా రోహ్ తక్ లోని సునారియా జైల్లో ఉంటున్నాడు. అయితే 2002లో డేరా బాబా అనుచరుడైన రంజిత్ సింగ్ హత్యకు గురయ్యారు. ఆయన ఆశ్రమంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను పేర్కొంటూ రాసిన ఓ లేఖ అప్పట్లో దుమారం రేపింది. అది ఆశ్రమ మేనేజర్ రంజిత్ సింగ్ రాసినట్లు డేరా బాబా సందేహించారు. దీంతో రంజిత్ ను హత్య చేసినందుకు డేరాబాబా కుట్రపన్నినట్లు సీబీఐ పేర్కొంది. ఇద్దరు సాధ్వీలను రేప్ చేసినట్లు రుజువుకాడంతో డేరాబాబా 2017లో జైలుకు వెళ్లాడు. ఆ కేసులో సీబీఐ ఆయనకు 20 ఏళ్ల జైలు శిక్ష విధించగా.. తాజాగా హత్య కేసులో ఊరట లభించింది.

## ప్రజాభవన్‌కు బాంబ్ బెదిరింపు

**(మొదటిపేజీ తరువాయి)**

బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్ కు చేరుకొని అడుగడుగున విస్తృత తనిఖీ చేపట్టాయి. విషయం తెలుసుకున్న పంజాగుట్ట ఏసీపీ మనోహర్ కుమార్ హుటాహుటిన ప్రజాభవన్‌కు తన సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రజాభవన్ ఎంట్రన్స్ నుంచి నివాసం లోపల ఉన్న అన్ని గదులను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్, విజిటర్ హాల్స్, ఉప ముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా డాగ్ స్క్వాడ్ బృందం పోలీసులు తనిఖీలు చేశారు. అదేవిధంగా భట్టి విక్రమార్క కాన్వాయ్ వాహనాలు, కుటుంబ సభ్యులు వాడుతున్న వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఆ తర్వాత ప్రజాభవన్ లో ఉన్న అమ్మవారి ఆలయంలో తనిఖీలు చేశారు. ప్రజాభవన్ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. అయితే, చివరకు ఎలాంటి బాంబు లేదని పోలీసులు తేల్చారు. బాంబు బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాల్ చేసిన వ్యక్తికి మతిస్థిమితం లేదని, అతను బాగా మద్యం సేవించి ఉన్నాడని తెలుస్తోంది. అయితే, పోలీసులు ఫేక్ కాల్ చేసిన వ్యక్తి గురించి ఇప్పటి వరకు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. మరోవైపు ప్రజాభవన్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు పోలీసులు.

## మోదీ నాన్ స్టాప్ మెడిటేషన్

**విశ్వంభర, ఢిల్లీ:** ప్రతి లోక్‌సభ ఎన్నికల తుది విడత పోలింగ్ సమయానికి ఏదైనా ఆధ్యాత్మిక క్షేత్రంలో ధ్యానం చేసే ట్రెండ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కంటిన్యూ చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళనాడులోని కన్యాకుమారిలో ఉన్న స్వామి వివేకానంద రాక్ మెమోరియల్‌లో ధ్యానం చేయబోతున్నారు. అలనాడు స్వామి వివేకానంద ధ్యానం చేసిన ధ్యాన మండపంలో మే 30వ తేదీన సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీన సాయంత్రం వరకు మోదీ మెడిటేషన్ చేయనున్నారు. దాదాపు రెండు రోజుల పాటు ప్రధానమంత్రి ధ్యాన మండపంలోనే మెడిటేషన్ చేస్తూ గడపనున్నారు.

**పార్వతీదేవి- గౌతమ బుద్ధుడు- వివేకానందుడు**

భగవాన్ శివుని కోసం ఎదురుచూస్తూ పార్వతీ దేవి ఒకే పాదంపై కన్యాకుమారిలో ధ్యానం చేశారని పురాణాలు చెబుతున్నాయి. గౌతమ బుద్ధుని జీవితంలో సారనాథ్ స్థూపానికి ఎంతటి ప్రాధాన్యత ఉందో, స్వామి వివేకానందుడి జీవితంలో కన్యాకుమారి రాక్ మెమోరియల్‌కు అంతటి ప్రాధాన్యం ఉంది. ఇక్కడ ధ్యానం చేసిన తర్వాతే స్వామి వివేకానందుడికి తన కర్తవ్యం బోధపడిందని చెబుతారు. భారత దేశ నిర్మాణం కోసం ఏం చేయాలనేది అక్కడే ఆయన నిర్ణయించుకున్నారని అంటారు. అందుకే ఈసారి మెడిటేషన్ చేయడానికి స్వామి వివేకానంద రాక్ మెమోరియల్‌ను ప్రధాని మోదీ ఎంపిక చేసుకున్నారని తెలుస్తోంది.

**మన దేశంలో ప్రత్యేక స్థానం**

కన్యాకుమారికి మన దేశంలో ప్రత్యేక స్థానం ఉంది. ఇది భారతదేశపు దక్షిణపు కొన. మన దేశంలోని తూర్పు, పశ్చిమ సముద్ర తీర ప్రాంతాలు కలిసే ప్రదేశం కన్యాకుమారి. హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం, అరేబియా సముద్రం జలాలు కన్యాకుమారి వద్ద సంగమిస్తాయి. ఈ అద్భుత సీన్‌ను చూసేందుకు ఎంతోమంది పర్యాటకులు కన్యాకుమారికి వస్తుంటారు. రెండు రోజులు కన్యాకుమారిలో ధ్యానం చేయడం ద్వారా ప్రధాని మోదీ దేశ సమైక్యతను చాటి చెప్పాలని భావిస్తున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల టైంలో ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానం చేసి యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు. అంతకుముందు 2014 ఎన్నికల టైంలో శివాజీ ప్రతాప్‌గఢ్‌ను మోడీ సందర్శించారు. కాగా, దేశంలోని 543 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న మొదలైన ఎన్నికల ప్రక్రియ జూన్ 1 తుది విడత పోలింగ్‌తో ముగియనుంది. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.



## ఎన్టీఆర్‌కు గూడపాటి శరత్ ఘన నివాళి

**విశ్వంభర, మల్కాజ్ గిరి:** టీడీపీ వ్యవస్థాపకుడు, ఏపీ మాజీ సీఎం ఎన్టీఆర్ 101వ జయంతిని మల్కాజ్ గిరి నియోజకవర్గం ఈసీఐఎల్‌లో గూడపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గూడపాటి శరత్ ఘనంగా నిర్వహించారు. రామారావు చిత్ర పటానికి గూడపాటి శరత్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఎన్టీఆర్ అభిమానులకు, ప్రజలకు అన్నదానం చేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసీఆర్!?

**(మొదటిపేజీ తరువాయి)**

కేసీఆర్ కు తన ఢిల్లీ నివాసంలో టీం సభ్యులను కవిత పరిచయం చేసిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. మద్యం వ్యాపారం వివరాలను వారి నుంచి కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని పేర్కొంది. దీంతో లిక్కర్ స్కాంలో కేసీఆర్ పాత్ర ఉందా అనే కోణంలో ఈడీ విచారణ చేపట్టనుండగా.. కేసీఆర్ పాత్రపై సీబీఐ ఆరాతీయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈ లిక్కర్ స్కాం కేసీఆర్ మెడుకు చుట్టుకుంటుందేమోనని బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. నిజంగానే కేసీఆర్ కు ఈ ఇష్యూతో సంబంధాలుంటే అరెస్ట్ అయ్యే అవకాశాలుంటాయా? ఈడీ, కేంద్ర ప్రభుత్వం దీనిపై ఎలాంటి యాక్షన్ తీసుకోబోతుందనే అంశం కూడా చర్చనీయాంశమైంది. ఇక కవిత బెయిల్ పిటిషన్‌పై సోమవారం ఢిల్లీ హైకోర్టులో కవిత తరపున వాదనలు వినిపించారు న్యాయవాది విక్రమ్ చౌదరి. అయితే కవితకు ఎట్టి పరిస్థితుల్లో బెయిల్ ఇవ్వొద్దని కోరింది ఈడీ. ఇక ఇప్పటికే ఈ కేసులో ఢిల్లీ సర్కారుకు సంబంధించి సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను జైలుకు పంపింది ఈడీ. తాజాగా ఈ కేసుకు సంబంధించి కొత్త విషయాలను ఢిల్లీ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ, రిటైల్ వ్యాపారం గురించి కవిత ముందుగానే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లుగా వెల్లడించింది. ఈ కేసులో కేసీఆర్ పాత్ర కూడా ఉందని కోర్టుకు తెలియజేసింది.

**బెయిల్ పొందే అర్హత లేదు..**

ఇక ఈ కేసు మొత్తంలో ఉంది ఒక్కరే మహిళ అని ఒక మహిళగా బెయిల్ పొందే అర్హత ఉందని కవిత చెప్పిన విషయాన్ని దర్యాప్తు సంస్థలు వ్యతిరేకించాయి. కవిత ఏమి సాధారణ గృహిణి కాదని, ఒక రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన వ్యక్తి కుమార్తె, విదేశాల్లో ఫైనాన్స్‌లో మాస్టర్స్ చదివి వచ్చి రాజకీయంగా ఉన్నత స్థానాలను చూశారని ఈడీ లాయర్ వివరించారు. కవిత అనేక కంపెనీల్లో భాగస్వామ్యురాలిగా ఉన్నారు. మరికొన్ని సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నారు. అన్నింటిలో అధీకృత సంతకం చేస్తే హోదాతో ఉన్నారు. కవిత ఎంత శక్తిమంతురాలో ఆమె సాక్షులను బెదిరించిన తీరు చూస్తే అర్థమవుతుంది. ఆ వివరాలు అన్ని కోర్టు ముందు ఉన్నాయి. మహిళగా ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలనే అంశాన్ని అసలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు.





ఈడీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లోనే మహిళలకు సంబంధించిన బెయిల్ ప్రత్యేకంగా తీసుకోవాలని, గతంలో ఢిల్లీ హైకోర్టు స్పష్టమైన తీర్పులు ఇచ్చిందని ప్రస్తావించింది ఈడీ. ఢిల్లీలో మద్యం వ్యాపారం చేయడం కోసం కవిత తన వద్దకు వచ్చినట్లు మాగుంట శ్రీనివాసరెడ్డి తన వాగ్మూలంలో స్పష్టం చేశారని ఈడీ గుర్తు చేసింది.

# సార్.. నా బిడ్డను దూరం చేయకండి..!

**విశ్వంభర, రాచకొండ :** హైదరాబాద్ కేంద్రంగా పసి పిల్లల అమ్మకాల దందా జోరుగా సాగుతోంది. పేదలు, అమాయకుల పిల్లల్ని ఎత్తుకొచ్చి నిలువునా అమ్మేస్తున్నాయి కిడ్నాప్ ముఠాలు. ఇతర రాష్ట్రాలనుంచి ముక్కుపచ్చలారని పసిగుడ్డులను తీసుకొచ్చి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. మేడిపల్లికి చెందిన ఓ ఆర్ఎంపీ డాక్టర్ రూ. 5 లక్షల చొప్పున పిల్లలను అమ్ముతున్నట్లు బాలల హక్కుల సంఘం అందించిన సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు పలువురిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా ఢిల్లీ, పూణే నుంచి 3 నెలల పసికందుల నుంచి ఏడాది పిల్లల వరకు వయసున్న చిన్న పిల్లలను తీసుకొచ్చి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ ముఠాపై పక్కాగా నిఘా పెట్టిన పోలీసులు మంగళవారం 16 మంది చిన్నారులను కాపాడారు. శోభారాణి, స్వప్న, షేక్ సలీం సహా 11 మంది నిందితులు పిల్లల విక్రయ రాకెట్‌లో భాగమైనట్టు పోలీసుల విచారణలో తేలింది. పీర్జాదిగూడలోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్





అడ్డాగా ఆర్ఎంపీ శోభారాణి ఎప్పటి నుంచో ఈ దందా నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. పిల్లలు లేనివారికి అక్రమంగా చిన్నారులను అమ్మేసి లక్షలకు దండుకుంటున్నారు. ఇప్పటివరకు 50 మందిని విక్రయించినట్టు విచారణలో తేలింది. తాజాగా రూ.4.5 లక్షలకు ఓ నవజాత శిశువును ఆర్ఎంపీ శోభారాణి అమ్మారు. దీంతో ఆర్ఎంపీని ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే చట్టవిరుద్ధంగా 16 మంది పిల్లలను కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేశారు.

**రాచకొండ కమిషనరేట్ ఎదుట పేరెంట్స్ ఆందోళన**

ఇదిలా ఉంటే.. పిల్లలను కొనుగోలు చేసి పెంచుకున్న పేరెంట్స్ రాచకొండ కమిషనరేట్ వద్ద తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలను శిశువిహార్ కు తరలిస్తుంటే అడ్డుకున్నారు. తాము అల్లారు ముద్దుగా పెంచుకున్న బిడ్డలను తమకే అప్పగించాలంటూ బోరున ఏడ్చారు. తమకు కడుపుకోత మిగల్చొద్దని వేడుకుంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. ఆర్ ఎంపీ శోభారాణితో పాటు మరికొందరు ఏజెంట్లు లీగల్ అని చెప్పి పిల్లలను అమ్మారని, ఇప్పుడు అర్ధాంతరంగా తమవద్దనున్న బిడ్డలను బలవంతంగా తీసుకెళ్లడం అన్యాయమంటూ గుండెలు బాదుకుంటున్నారు. తమకు పిల్లలు కలగరని తెలిసి అనాథ పిల్లలు అని దత్తత తీసుకున్నామని వాపోయారు. దత్తత పేరుతో తాము లక్షల రూపాయలు చెల్లించి పిల్లలను తీసుకున్నామని, ఇప్పుడు మా నుంచి దూరం చేస్తే మాకు చావే శరణ్యం అని బోరున విలపించారు.

# ఆర్టీఓ ఆఫీసుల్లో ఏసీబీ

**(మొదటిపేజీ తరువాయి)**

రవాణా శాఖపై ముఖ్యమంత్రికి వరుస ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ రైడ్స్ చేస్తుంది. అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిత్యం వేలాది వాహనాల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆర్టీఏ కార్యాలయాల్లో ఆర్టీఏ బ్రోకర్లు హవా కొనసాగిస్తున్నారని.. సామాన్యులు లంచం ఇవ్వనిదే పని కావడం లేదని ఆవేదన చేశారు. రవాణా శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇటీవలే భారీగా ఆర్టీఏ అధికారుల బదిలీలు అయ్యాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలతో పాటు పలు జిల్లాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. 12 సంవత్సరాల తరువాత రవాణా శాఖ కార్యాలయాలపై ఏసీబీ రైడ్ నిర్వహిస్తోంది. రంగారెడ్డి, మణికొండ కార్యాలయంలో 25 మంది అధికారులతో సోదాలు చేపట్టారు. డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో బండ్లగూడ కార్యాలయంలో సోదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో.. పలు పత్రాలును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా.. ఏసీబీ అధికారులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పలు ఫైల్స్ తో పాటు డబ్బులు గుర్తించారు. ఓ జూనియర్ అసిస్టెంట్ ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు.. హైదరాబాద్ వెస్ట్ జోన్ కార్యాలయంలో విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఏకకాలంలో రవాణా శాఖపై ఏసీబీ అధికారులు మెరుపు దాడులు చేపట్టారు. అటు.. టోలిచౌకి ఆర్టీవో ఆఫీస్ లోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి. మహబూబాబాద్ లోని రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు చేసింది. ఆరుగురు ఏజెంట్లు, రవాణా శాఖ అధికారి గౌస్ పాషా, డ్రైవర్ సుబ్బారావును అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లోని రవాణాశాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. ఆర్టీఓ కార్యాలయంలో ఉన్న పలు రికార్డులను, ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు.

**మారువేషంలో వెళ్లి..**

ఆర్టీఏ ఆఫీసులలో, చెక్ పోస్టులలో ఏసీబీ సీక్రెట్ ఆపరేషన్ చేపట్టింది. డ్రైవర్స్‌తో డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఏసీబీ అధికారులు క్యూ కట్టారు. లారీ డ్రైవర్లుగా వేషధారణ మార్చుకుని చెక్ పోస్టుల వద్ద తెలంగాణ ఏసీబీ అధికారులు తనిఖీలకు వెళ్లారు. ఏక కాలంలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలోని చెక్ పోస్టులలో తనిఖీలు చేశారు. ఈ క్రమంలో.. లారీ డ్రైవర్ల వేషంలో వెళ్లిన ఏసీబీ అధికారులను.. ఆర్టీఏ చెక్ పోస్ట్ సిబ్బంది లంచం డిమాండ్ చేశారు. ఒక్కో వాహనం నుంచి అనధికారికంగా వందల రూపాయలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. తెలంగాణఏపీ సరిహద్దు ప్రధాన చెక్ పోస్ట్ అయిన ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట చెక్ పోస్ట్ ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. వచ్చిన ప్రతి వాహనం నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. మరోవైపు.. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరాజ్ చెక్ పోస్ట్ దగ్గర భారీ మొత్తంలో లెక్కల్లో లేని నగదును ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

# ఆర్టీఓ@అవినీతిమయం..

**(మొదటిపేజీ తరువాయి)**

విసిగిపోయిన సదరు యువకుడు ఓ ఏజంట్‌ను కలిసి రూ.2500 ముట్టజెప్పడంతో రెండు రోజుల్లోనే పని పూర్తయ్యింది. ఇదీ ఒక్క రాము పరిస్థితే కాదు.. నల్లగొండ కార్యాలయానికి వచ్చే సగటు వాహనదారుడి పరిస్థితి ఇదే. అది నల్లగొండ రవాణ శాఖ కార్యాలయం. పైగా పక్కనే జిల్లా కలెక్టరేట్.. అక్కడ పారదర్శకంగా సేవలు అందాలి. కానీ పైసలియ్యకుంటే.. ఫైల్ కదిలేదే లేదు. లైసెన్స్, ఆర్సీ, వెహికల్ ట్రాన్స్‌ఫర్.. ఇలా ఏ పని జరగాలన్నా.. ఆర్టీఓ ఏజంట్ దగ్గరి నుంచి పైఅధికారి వరకు ముట్టజెప్పాల్సిందేనన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి వాహనదారుడు లైసెన్స్ నేరుగా స్లాట్ బుక్ చేసుకుని తీసుకుంటే.. రూ.1200 మించి ఖర్చు కాబోదు. కానీ నల్లగొండ ఆర్టీఓ కార్యాలయంలో అవన్నీ చెల్లవు. ఆన్‌లైన్ స్లాట్ బుక్ చేసుకున్నా.. నేరుగా కార్యాలయానికి వెళ్లి చెప్పులు అరిగేలా తిరిగినా.. లైసెన్స్ వచ్చేది ఉండదు. పని కంప్లీట్ అయ్యేది లేదు. ఇంత జరుగుతున్నా.. ఉన్నతాధికారులు మాత్రం మౌనం వహిస్తుండడం గమనార్హం.

**ప్రతి పనికీ ఓ రేటు..**

నల్లగొండ ఆర్టీఓ కార్యాలయం.. అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. లైసెన్స్ జారీ నుంచి స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ వరకు ఏ పని జరగాలన్నా.. రూ.వేలకు వేలు ముట్టజెప్పాల్సిందే. లేకుంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులు, ఏజంట్లు కుమ్మక్కై.. వాహనదారులను



నిలువునా దోపిడీ చేస్తున్నారు. నిజానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా సేవలు అందాలనే ఉద్దేశంతో ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. కానీ అధికారులు ఈ విషయాన్ని అసలు మార్చేపోయారు. ఏజంటు ద్వారా ఫైల్ వస్తే తప్ప.. అక్కడ పని జరిగే పరిస్థితి ఉండదంటే.. ఎంత దారుణమో అర్థం చేసుకోవాలి.

**కవర్ లేకుంటే రిజక్ట్..**

వాహనదారుల నుంచి సంబంధిత వాహన పత్రాలతో దరఖాస్తు చేసి వాటిని అప్రూవల్ చేయించడంలో ఏజంట్లదే కీలక పాత్ర. అయితే ఇందులో లైసెన్స్, ఆర్సీ, వెహికల్ ట్రాన్స్‌ఫర్, ఫిట్‌నెస్ తదితర పనులకు ఒక్కో విధంగా రేటు ఉంటుంది. సంబంధిత దరఖాస్తుతో మనీ కవర్ లేకుంటే.. ఆ ఫైల్ రిజక్ట్ కావడం సర్వసాధారణం. అయితే ఆర్టీఓ కార్యాలయంలో జరిగే అవినీతికి వైట్ కవర్‌లో మనీ పెట్టి గుట్టుచప్పుడు కాకుండా అందించడంలో ఏజంట్లు ఆరితేరారనే చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నా.. ఏజంట్లను ఇంత పెద్దస్థాయిలో పెంచి పోషించడం వెనుక అసలు ఉద్దేశం ఏంటనేది అంతుచిక్కని విషయమనే చెప్పాలి. ఆర్టీఓ కార్యాలయం ఎదుట పదుల సంఖ్యలో ఏజంట్లు బహిరంగంగా దుకాణాలు తెరిచి సేవలు అందిస్తుండడం.. వాహనదారుల కంటే అధికంగా ఏజంట్లే ఆర్టీఓ కార్యాలయంలోకి దర్జాగా వెళుతున్నా.. ఆర్టీఓ అధికారులకు చీమకుట్టినట్టు లేకపోవడం వెనుక అసలు కారణం అమ్యామ్యాలుగానే తెలుస్తోంది. ఆర్టీఓ కార్యాలయంలో జరిగే అవినీతిని ఎవరైనా ప్రశ్నిస్తే.. తమను డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారంటూ అధికారులు, సిబ్బంది ఎదురుదాడి చేస్తుండడం కొసమెరుపు.

## నిబంధలన మేరకే సోమ్ డిస్టిలరీస్‌కు అనుమతి

**విశ్వంభర, హైదరాబాద్, మే 28:** నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ తమ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్‌కు సరఫరా చేసేందుకు అనుమతినిచ్చిందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎటువంటి దరఖాస్తులు రాలేవని గతంలో ఓ ప్రెస్ మీట్ సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ఫైల్ తన వద్దకు రాలేదని, ఇప్పుడు ఉన్న ప్రోసీజర్ ప్రకారమే నిర్ణయాలు తీసుకునే అధికారం బెవరేజ్ కార్పొరేషన్ కు ఉందని, ఈ నేపథ్యంలోనే సోమ్ డిస్టిలరీస్ కు తమ ఉత్పత్తుల సరఫరాకు అమమతినిచ్చారని మంత్రి వెల్లడించారు. బేవరేజ్ కార్పొరేషన్ రోజువారీ కార్యకలాపాలు తమ దృష్టికి రావని వాస్తవాలను తెలుసుకోకుండానే కొన్ని పత్రికలు అసత్య వార్తలను ప్రచురించాయని మంత్రి అన్నారు. రాష్ట్రంలో హోల్ సేల్ మద్యం సరఫరాకు కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చే ప్రక్రియ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని, డిమాండ్ సప్లయ్ ను బట్టి కొత్త కంపనీలకు అనుమతులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా సోమ్ డిస్టిలరీస్ తమ ఉత్పత్తులను విక్రయిస్తుందని, దేశ వ్యాప్తంగా 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఐఎంఎఫ్ఎల్ సరఫరాదారుగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఉన్న ఎక్సైజ్ పాలసీ ప్రకారమే బెవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ సోమ్ డిస్టిలరీస్ తో పాటు ఇతర కంపనీలకు మద్యం సరఫరాకు అనుమతులిచ్చారని తెలిపారు. ఎక్కడా కూడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్త బ్రాండ్లకు అనుమతి**

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2020-2021 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీర్ బ్రాండ్ల కంపనీలకు, 2021-2022లో 75 లిక్కర్ బ్రాండ్లు, 8 బీర్ బ్రాండ్ల కంపనీలకు, 2022-2023లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీర్ బ్రాండ్ల కంపనీలకు, 2023-2024లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీర్ బ్రాండ్ల కంపనీలకు అనుమతులు ఇచ్చిందని అన్నారు. డిస్టిలరీకి మద్యం సరఫరాకు అనుమతులు ఇయ్యడాన్ని రాజకీయం చేస్తున్నారని తెలిపారు. దీన్ని కూడా బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని, ఇలాంటి అసంబద్ధమైన దుష్ప్రచారాలను ప్రచారం చేయడం మానుకోవాలని కోరారు.

## తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకం

**(మొదటిపేజీ తరువాయి)**

తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్ లేకుండా ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగాయని అన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామన్న ఆరోపణలు ప్రతిపక్షాలు సైతం చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలు గుర్తుకు వస్తాయని తెలిపారు. కాళేశ్వరంలో నిపుణులు తేల్చిందే పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. నిపుణుల సూచనల మేరకే కాళేశ్వరంపై నిర్ణయాలు ఉంటాయని వివరించారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు ఆయనతో చర్చించేది ఉందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు, కరెంటు కోతలు లేవనీ.. కొన్ని చోట్ల వర్షం కారణంగా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని సీఎం చెప్పుకొచ్చారు.


## పిచ్చోడి చేతిలో రాయిలా తెలంగాణ పరిపాలన

**(మొదటిపేజీ తరువాయి)**

'గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్', కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప' అని ఆలపిస్తున్నాం కదా అని ప్రశ్నించారు. సీఎం కేబినెట్‌లో ఎవరికైనా ఆ పాటలో ఏముందో తెలుసా? అని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ప్రశ్నించారు. అదేవిధంగా కేటీఆర్ ట్విట్టర్‌లో మరో పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రి (సీఎం రేవంత్ రెడ్డి) గారూ... ఇదేం రెండు నాల్కల ధోరణి... ఇదెక్కడి మూర్ఖత్వం.. కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం? చార్మినార్ చిహ్నంపై ఎందుకంత చిరాకు?' అని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరిక పోకడలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో కాకతీయ తోరణం, చార్మినార్ చిహ్నం తొలగిస్తున్నారని మండిపడ్డారు. అవి రాచరికపు గుర్తులు కాదు.. వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని తెలిపారు.

## కుక్కను తప్పించబోయి తల్లీ, ఇద్దరు పిల్లలు మృతి!

**విశ్వంభర, రఘునాథపాలెం:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హర్యాతండా వద్ద కుక్కను తప్పించబోయిన కారు చెట్టును బలంగా ఢీకొట్టింది.



దీంతో కారులో ప్రయాణిస్తున్న తల్లీ, ఇద్దరు పిల్లలు మొత్తం ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులు ఖమ్మం జిల్లా బావోజీతండాకు చెందినవారిగా గుర్తించారు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి


## తెలంగాణ రాష్ట్ర గీతంపై ఆంధ్రా సంగీత దర్శకుడి పెత్తనం ఏంది?

**ఎక్స్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోస్ట్**



**విశ్వంభర, హైదరాబాద్ మే 28:** అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర గీతంపై ఆంధ్రా సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి పెత్తనం ఏంది భై , గీత స్వరకల్పనకు మళ్లీ ఇప్పుడేం అవసరమెచ్చింది, అయినా తెలంగాణ కవులపై ఆంధ్ర సంగీత దర్శకుల పెత్తనం ఇంకెంత కాలం, అదీ తెలంగాణ వచ్చి పదేళ్లయినంక అని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ తన ఎక్స్ లో పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రి @revanth_anumula గారు కీరవాణి స్వరకల్పన చేయడానికి ఇదీ "నాటు నాటు" పాట కాదు. నాటి ఆంధ్ర పాలకుల పెత్తనంపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన వందలాది మంది అమరుల త్యాగాలు నాలుగు కోట్ల ప్రజల కలల ప్రతి రూపం. ఒక రణ నినాదం. ధిక్కార స్వరం. అందెశ్రీ గారిచ్చిన ఒరిజినల్ ట్యూన్ తోనే ఈ గీతాన్ని యావత్తు తెలంగాణ ఆనాడు ఆలాపించింది. ఉస్మానియా యూనివర్సిటీలో జనవరి 3, 2011 విద్యార్థి గర్జనలో లక్షలాది మంది ప్రజలు ఈ గీతాన్ని సామూహికంగా ఆలాపించిన తీరు చూసుంటే మీరు ఈ దుస్సాహసం చేయరు. మీరప్పుడు అక్కడ ఉండే అవకాశం లేదు కాబట్టి బహుశా మీకిది తెల్వదు. నేనారోజు అక్కడ ఉన్నా కాబట్టి చెబుతున్న. పాపం అందెశ్రీ అమాయకుడు నిస్సహాయుడు కాబట్టి మౌనంగా కూర్చున్నడు. మీరేం చేసినా భరిస్తున్నడు. తెలంగాణ ప్రజలారా జూన్ 2 నాడు ఆంధ్ర సంగీతకారులు స్వరకల్పన చేసిన మన తెలంగాణ గీతాన్ని పాడుకుందమా లేక మన ఒరిజినల్ గీతాన్నే పాడుకుందమా?? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ లో అన్నారు.

## నాసాని సందర్శించిన విద్యార్థులు




**విశ్వంభర, బషీర్ బాగ్ మే 28 :** శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు అమెరికాలో ఉన్న నాసాని సందర్శించారు. విజ్ఞాన సముపార్జనలో భాగంగా నిర్వహించిన ఈ ఎడ్యుకేషన్ టూర్లో 38 మంది విద్యార్థులు వెళ్లారు. నాసాతో పాటు ఆ దేశంలోని ఇతర ఐకానిక్ ప్రదేశాలను కూడా కవర్ చేశారు. నాసాలోని అంతరిక్ష శిబిరంలో మూడు రోజులు గడిపారు. విద్యార్థులు వివిధ కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు. స్పేస్ షటిల్ సిమ్యులేటర్లు, మ్యూజియంను వీక్షించారు. ఈ పర్యటనలో వ్యోమగామి లిండా ఫిషర్తో మాట్లాడటం, భోజనం చేయడం మరపురాని జ్ఞాపకంగా మిగులుతుంది. విద్యార్థులు వెహికల్ అసెంబ్లీ బిల్డింగ్, ఎల్సీ39 లాంచ్ ప్యాడ్ ల, రాకెట్ గార్డెన్ తదితర ముఖ్యమైన ప్రదేశాను కూడా విజిట్ చేశారు. ఈ కార్యకలాపాలు స్టెమ్ రంగాలలో వృత్తిని పరిగణనలోకి తీసుకునేలా విద్యార్థులకు ప్రేరణ కలిగించాయి. అనంతరం తూర్పు తీరంలోని అనేక ప్రసిద్ధ ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. ముందుగా డిస్నీ మ్యాజిక్ కింగ్డమ్‌లో గడిపారు.



## వారణాసిలో ఈటల ఎన్నికల ప్రచారం

**విశ్వంభర, వారణాసి మే 28:** వారణాసిలో ఎన్నికల ప్రచారం జోరుగ కొనసాగుతుంది. దీనిలో భాగంగా బీజేసీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, బీజేపీఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రామారావు పటేల్, చాడ సురేష్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, తిరుపతి యాదవ్, గంగాధర్ గౌడ్ తో పాటు పలువురు నేతలు అక్కడ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనార్పూర్‌లో వారణాసి తెలుగు బ్రాహ్మణ సంఘం వారితో ఈటల రాజేందర్ బృందం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడారు.. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న ప్రధని మోదీని గెలి పించాలని ఓటర్లను అభ్యర్థించారు. మోదీ హయాంలో భారతదేశ ప్రతిష్ట పెరిగిందని. ఆయన ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారు అన్నారు. మోదీకి మన సంపూర్ణ మద్దతు తెలుపుదాం అని కోరారు.




## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

**విశ్వంభర, ఘట్కేసర్ మే 28:** ఘట్కేసర్ మండల్ చౌదరిగుడాలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులు నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. చక్రం తిప్పుతున్న గ్రామ కార్యదర్శి ముడుపులతో సరిపెడుతున్నట్లేనా అనే అనుమానాలకు తావిస్తుంది. ప్రక్కన నిర్మాణాలపై చర్యలు తీసుకొని మరికొన్నిటిని వదిలేయటం ఏమిటని స్థానికులు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**విశ్వంభర, కూకట్ పల్లి/షాద్ నగర్/ ఆమనగల్/ ఆత్మకూరు(ఎం) మే 28 :** స్వర్గీయ నందమూరి తారక రామారావు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహానేత. పౌరాణిక, జానపథ పాత్రల స్పెషలిస్ట్. రాముడు, కృష్ణుడి వేశం ఆయన మాత్రమే వేయాలి ఆ పాత్రాలలో ఆయనను తప్ప మరొకరిని ఊహించుకోలేము. అలాగే, ఆనేక జానపథ, చారిత్రక పాత్రలతో కూడా మెప్పించారు. సమాజ హితం కోసం తన ఇమేజ్‌ని సైతం పక్కన పెట్టి సాంఘిక చిత్రాలతో అరుదైన ప్రయోగాలు చేశారు. స్వయంగా వాటిని నిర్మించి దర్శకత్వం వహించారు. ఎన్టీయార్ ప్రవేశంతో తెలుగు సినీ చరిత్ర గతి మారింది. ఆయన పొలిటికల్ ఎంట్రీ తెలుగు నేల మీద రాజకీయ గతిని మార్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇంతటి రాజకీయచైతన్యంతో ఉన్నారంటే ఎన్టీయార్ పాలనా సంస్కరణలే ప్రధాన కారణం. నటుడుగా, రాజకీయ నాయకుడుగా ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవితాంతం పట్టుదల, క్రమశిక్షణతో జీవించారు. అంతటి మహనీయుడి 101వ జయంతిని మంగళవారం రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన అభిమానులు, రాజకీయ నాయకులు ఘనంగా నిర్వహించారు.



### కూకట్‌పల్లిలో..

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా వివేకానందానగర్ కమాన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశానికి దశ దిశ, తెలుగువారికి ఆత్మ గౌరవం, ఆడబిడ్డకి ఆస్తిలో హక్కు, బడుగు బలహీన వర్గాల కోసం రెండు రూపాయలకు కిలో బియ్యం లాంటి పథకాలను ఉమ్మడి రాష్ట్రంలో అమ లు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొ ంటర్ రంగారావు, నాయకులు, వీవీ నగర్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అభిమానులు, పాల్గొన్నారు.




### షాద్‌నగర్ చౌరస్తాలో..

షాద్ నగర్ పట్టణ అంబేద్కర్ చౌరస్తాలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాను ఉద్దేశించి మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడని, ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో యువత, రాజకీయనాయకులు ముందు కు వెళ్లలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బూరుగుల వెంకటయ్యగౌడ్, గంధం ఆనంద్, భాస్కర్ రెడ్డి, భూపతిరెడ్డి, కందూరి అంజయ్యగౌడ్, బక్కని నరసిం హులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### షాద్‌నగర్‌లో...



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పరిధిలోని బీవీరావు నగర్ కమ్యూనిటీ హాల్ లో షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ.. తెలుగునేల పులకించి పోయే తెలుగు బిడ్డ, తెలుగు ప్రజలందరి చేత అన్న అని పిలిపిం చుకున్న మహానే త, యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని కొని యాడారు. కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి సత్యనారాయణ, పినపాక ప్రభాకర్, గుదే వసంతరావు, మలినేని శ్రీను, మక్కపాటి మల్లేశ్వర రావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, నువ్వుల నాగేశ్వర రావు, నాగార్జున, మన్నవ రమణ, చికెన్ సెంటర్ శ్రీనివాస్ రావు, కూకట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



### ఆమనగల్ మండల కేంద్రంలో..

ఆమనగల్లు పట్టణ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ మం డలాధ్యక్షులు కొప్పు యాదయ్య ఆధ్వర్యంలో మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం పేదలకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండె సత్యనారాయణ, పార్లమెంట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కండే భాస్కర్, మైనార్టీ సెల్ కార్యదర్శి బాబాశర్ఫుద్దిన్, టౌన్ ప్రెసిడెంట్ గుండమల్ల జగన్, పాండు పాల్గొన్నారు.

### ఆత్మకూరు(ఎం) మండలంలో..

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆత్మకూరు(ఎం) లో ఆయన చిత్రపటానికి మండలాధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ రైతుబిడ్డగా పయనం సాగించి.. సినీ, రాజకీయ రంగాల్లో.. చెరగని ముద్ర వేశాకన్నారు. తెలుగువారి ఆత్మగౌరవ జెండాగా ఢిల్లీవీధుల్లో సంచరించారు.



## నాటు తుపాకుల కలకలం

**మూడు తుపాకులు స్వాధీనం**

**విశ్వంభర, పీఏపల్లి మే 28 :** నల్గొండ జిల్లా పీఏ పల్లి మండలం గణపురం నుంచి గుడిపల్లికి వెళ్లేదారిలో గణపురం శివారు పెద్దమ్మతల్లి దేవాలయంలో మూడు నాటు తుపాకులను దాచి ఉంచినట్టు దేవాలయ పూజారి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నాటు తుపాకులు దాచి స్థలాన్ని స్థానిక ఎస్సై నర్సింహులు పరిశీలించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఉన్న నాటు తుపాకులను పంచుల సమక్షంలో ఎస్సై పంచనామా జరిపారు. తుపాకులను స్వాధీనపరిచి వాటిని దాచిన వ్యక్తులపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నర్సింహులు తెలిపారు.



## గుట్కా ప్యాకెట్లు పట్టివేత

**విశ్వంభర, షాద్‌నగర్ మే 28:** గుట్కా ప్యాకెట్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు షాద్ నగర్ సీఐ ప్రతాప్ లింగం తెలిపారు. మంగళవారం పట్టణంలో తనిఖీలు నిర్వహించగా సుమారు 2లక్షల రూ.50 వేలు విలువ గల గుట్కా, తంబాకు ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ ప్రతాప్ లింగం మాట్లాడుతూ, గుట్కాలు, తంబాకు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు సిఐ, తెలిపారు తెలిపారు.



## కీరవాణి వ్యవహారంతో నాకు సంబంధం లేదు

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**విశ్వంభర, హైదరాబాద్ మే 28 :** కీరవాణి వ్యవహారంతో నాకు సంబంధం లేదు, ఎవరితో సంగీతం చేయించు కోవలనేది అందెశ్రీ నిర్ణయానికే వదిలేసానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. జయ జయహే తెలంగాణ పాట రాసిన అందెశ్రీకే రూపకల్పన బాధ్యతలు ఇచ్చామన్నారు. అందెశ్రీయే కీరవాణిని ఎంపిక చేశారని, సంగీత దర్శకుడి ఎంపికలో నా పాత్ర లేదని స్పష్టం చేశారు. రాచరికం ఆనవాళ్లు లేకుండా తెలంగాణ అధికారిక చిహ్నం ఉంటుందని, అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం ఉండదని అన్నారు. సమ్మక్క, సారక్క - నాగోబా జాతర స్ఫూర్తి ప్రతీకలకి అద్దం పట్టేలా చిహ్నం ఉంటుందని తెలిపారు. పోరాటాలు, త్యాగాలకు ప్రతిబింబంగా అధికారిక చిహ్నం రూపుదిద్దుకుంటుందని ఢిల్లీలో మీడియాతో రేవంత్ రెడ్డి చిట్ చాట్ లో తెలియజేశారు.

## రోడ్డుపై బిందెలతో నిరసన

**విశ్వంభర, పాలేరు మే 28 :** పాలేరు నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో తాగునీటి ఇబ్బందులకు నిరసనగా గ్రామస్తులు రోడ్డుపై బిందెలు, బకెట్లు పెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా తమని తాగడానికి నీరు లేక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కందాల ఉపేందర్ రెడ్డికి ఓటు వేయకపోవడమే ఇందుకు ప్రతిఫలం అంటూ ఆరోపించారు. ఈ నిరసనతో ఖమ్మం - వరంగల్ హైవే పై వాహనాలుకు సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

## బావిలో దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

**విశ్వంభర, వైరా :** ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బలవన్మరణా నికి పాల్పడింది. వైరా మండలం నారపునేని పల్లిలో ఈ ఘటన జరిగింది. దావులూరి వర్ష (22) బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆమెకు 6 నెలల క్రితమే వివాహం జరిగింది. భర్త కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. అయితే, ప్రస్తుతం వర్ష భర్త అమెరికాలో ఉంటున్నారు. కాగా, అనారోగ్య కారణాలతోనే వర్ష ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రధాని ట్వీట్.. చంద్రబాబు స్పందన

**విశ్వంభర, విజయవాడ :** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ చేసిన ట్వీట్ చేశారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ సేవలు మరువలేనివని, వెండితెరపై ఎన్నో మరపురాని పాత్రలో నటించి మెప్పించారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ప్రధాని మోడీ ట్వీట్‌కు తాజాగా చంద్రబాబు స్పందించారు. ఎక్స్‌లో ప్రధాని ట్వీట్‌కు రీట్వీట్ చేశారు. "నిజంగా... ఎన్టీఆర్ గారు తెర మీద, తెర వెలుపల ఓ లెజెండ్." అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా కేంద్రక పాలన, సంక్షేమం కోసం పోరాడేందుకు ఆయన ఓ ప్రేరణగా నిలుస్తారు. ఆయన నిస్వార్థ ప్రజాసేవ స్ఫూర్తి చిర స్థాయిగా మన హృదయాల్లో ఉండిపోతుందని చంద్రబాబు అన్నారు. మన మార్గాలను ప్రకాశ వంతం చేస్తుందని, ఎన్టీఆర్ ఆశయ సాధన కో సం మనం తప్పకుండా కలిసి పనిచేద్దాం మోదీ గారూ!" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి

**• డీఆర్డీఏ పీడీ శ్రీ లత**

**విశ్వంభర, షాద్ నగర్ మే 28:** జిల్లా కలెక్టర్ మరియు విద్యా శాఖ ఆదేశాల మేరకు గాను మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండల మహిళా సమైక్య భావనాన్ని డీఆర్డీఏ పీడీ శ్రీ లత ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10 వరకు కేజీబీవీ విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వాల్సిన ఏకరూప దుస్తులకు సంబంధించిన పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా మొగిలిగిద్ద 6 నుండి 12 వరకు చదువుచున్న పాఠశాల, లింగారెడ్డి గూడా, రాయికల్, చించోడ్, కిషనగర్, బూర్గుల, కమ్మదనం, మహేల్ ఎలికట్టలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ, పాఠశాలలు పున ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఏకారూప దుస్తులను కుట్టి అందించాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో ఈజీఎస్, ఈడీ, ఎంపీడీఓ, మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ ఉన్నారు.

# ప్రాంతీయ వర్గీకరణ పరిష్కార మార్గం




తెలంగాణ ఉద్యమం ఎంత ప్రజాస్వామ్యమైందో అంతకన్నా ప్రజాస్వామ్య న్యాయబద్ధ ఉద్యమం మాదిగ దండోరా వర్గీకరణ పోరాటం. యావత్ భారత దేశం ఆ ఉద్యమానికి అండగా నిలిచింది. గత 20 ఏండ్లుగా ప్రజల మద్దతు లేకుండా ఒక కుల ఉద్యమం కొనసాగదు. అయితే తెలంగాణ ఉద్యమానికి రాజకీయ రాజ్యాంగ పరిష్కారం దొరికినంత సులువు కాదు. షెడ్యూలు కులాల రిజర్వేషన్ల వర్గీకరణ సమస్య పరిష్కరించడానికి నేను 2001 నుంచి చెబుతున్నట్లు తెలంగాణ సమస్య ఎలా ప్రాంతీయ సమస్యనో, వర్గీకరణ సమస్య కూడా కులం కంటే ఎక్కువ ప్రాంతీయ సమస్య. పరిష్కారం కూడా ప్రాంతీయ కోణంలోనే ఉంది. రాజకీయంగా, రాజ్యాంగ పరంగా ప్రాంతీయ కోణంలోనే పరిష్కరించాల్సిన ఈ సమస్యను ఇటు రాజకీయ పార్టీలు అటు ఉద్యమనేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం జాతీయ సమస్యగా మార్చి గత 30 ఏండ్లుగా రాజకీయ ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ప్రాంతీయ వర్గీకరణే పరిష్కారము**

ఎంఆర్.పీఎస్ అధినేత డిమాండ్ చేస్తున్న జాతీయ వర్గీకరణ డిమాండ్ అసాధ్యం. ఎందుకంటే భారత రాజ్యాంగం 341 ఆర్టికల్ సవరణ జరగాలంటే పార్లమెంట్, రాజ్యసభల్లో 2/3 మెజార్టీ (సుమారు 15 రాష్ట్రాల్లో అసెంబ్లీ తీర్మాణాలు జరగాలి) మరియు స్పెషల్ మెజార్టీ ప్రస్తుత సంకీర్ణ రాజకీయాల పరంగా ఇది అసాధ్యం. ఎందుకంటే 108 ఎస్సీ పార్లమెంట్ లో ఎంపీల్లో వందమంది వర్గీకరణకు వ్యతిరేకం ఎందుకంటే ఉత్తరాదిలో అత్యధికంగా జనాభా కలిగిన చమార్ (మాదిగ) ఉపకులాలు మహర్ (మాల) ఉపకులాలు దీనికి వ్యతిరేకం. ఉత్తరాది దళిత నాయకులు మాయవతి నుంచి మొదలుకుంటే రామ్ స్ అధవాలే వరకు వ్యతిరేకం. దక్షిణాదిలో రిజర్వేషన్ల ద్వారా అధికంగా లబ్ధిపొందిన మాల ఉపకులాల దీనికి వ్యతిరేకం. అది కాంగ్రెస్ అయినా బీజేపీ అయిన కేంద్రంలో అధికారంలో ఉన్న సంకీర్ణ పార్టీలైన తమ పార్టీ మెజార్టీ దళిత ఎంపీలు వ్యతిరేకిస్తే ఎలా వర్గీకరణ చేస్తారు? రాజ్యాంగం ప్రకారం 341 అధికరణ సవరణ చేయాలంటే ఏ పార్టీకైనా కష్టసాధ్యమే అందుకే గత 30 ఏండ్లుగా వర్గీకరణకు అనుకూలమైనా అటు కాంగ్రెస్ ఇటు బీజేపీలు వర్గీకరణకు చట్టం తేలేకపోతున్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల మధ్య ఉన్న అసమానతల కారణంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అసమానతలు ఏర్పడ్డాయి. అది పాలకుల తప్పే తప్పా ప్రజలది కాదు. అలాగే మూడు ప్రాంతాల్లోని దళితుల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. ఎందుకంటే ఆంధ్రా, రాయలసీమ ప్రాంతం బ్రిటీష్ పరిపాలన కారణంగా ఇంగ్లీష్ విద్య వారికి తెలంగాణ కంటే 100 సం॥రాల ముందే అందింది. అందుకే ఐఏఎస్, ఐపీఎస్ కాకుండా రాజకీయ రంగంలో కూడా వారే ముందంజలో ఉన్నారు. అది దళితులకు కూడా వర్తిస్తుంది. తెలంగాణలో నిజాం పరిపాలన, ఉర్దూ మీడియం విద్య కారణంగా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రజలు వెనుకబడ్డారు. అందుకే తెలంగాణలో మాల, మాదిగ, ఉపకులాల్లో ఒక్కరు కూడా ఐఏఎస్, ఐపీఎస్లు కాలేదు. ఆంధ్రా, రాయలసీమ ప్రాంత మాల, మాదిగ ఉపకులాలే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత వలస వచ్చి ఇక్కడే స్థిరపడి అన్ని రంగాల్లో లబ్ధిపొంది ఆధిక్యతను సాధించారు. ఎలాగైతే ప్రాంతీయ అసమానతల కారణంగా తెలంగాణ ఉద్యమం మొదలైందో అలాగే మాల, మాదిగ, ఉపకుల మధ్య ఏర్పడిన అసమానతలే కారణంగా వర్గీకరణ ఉద్యమం మొదలైంది. ఇది మంద క్రిష్ణ మాదిగ 1994లో మొదలు పెట్టింది కాదు. అది జాంభవ అరుంధతీయ బంధు సేవా మండలి పేరుతో మాదిగ, ఉపకులాలు ఉమ్మడి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 1984 లోనే ఉద్యమం మొదలు పెట్టారు. అసెంబ్లీలో కూడా కరపత్రాలు విసిరారు అనేక ఉద్యమాలు కూడా చేశారు. అయితే ఆంధ్రాలో ఈదిముడి గ్రామంలో 7గురు నాయకులతో మొదలైన మాదిగ దండోరా మిలిటెంట్ ఉద్యమంగా కొనసాగిన కారణంగా దేశ వ్యాప్తంగా ప్రచారం పొందింది. ఎప్పుడైతే తెలంగాణకు చెందిన క్రిష్ణమాదిగ ఉద్యమాన్ని హైజాక్ చేసిండో అప్పటి నుంచి అగ్రకుల రాజకీయ పార్టీలకు దాసోహమై ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఏదో ఒక పార్టీకి మాదిగ, ఉ పకులాల ఓట్లను అమ్ముకోవడం వలన కోటి మందికి పైగా ఉమ్మడి రాష్ట్రంలో జనాభా కల్గిన మాదిగ, ఉపకులాలు రాజకీయంగా వెనకకు నెట్టివేయబడినారు. మాదిగలను జాతీయ స్థాయిలో రాజకీయ శక్తిగా మార్చిన మాన్యశ్రీ కాన్షీరాం బి.యస్.పి. ఉద్యమాన్ని బలహీన పర్చడానికి కాంగ్రెస్ మాలలకు, తెలుగుదేశం మాదిగలకు అవకాశాలు కల్పించి వర్గీకరణ పేరుతో మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి గత 30 ఏళ్ళుగా లబ్ధి పొందుతున్నారు. ఈసారి బీజేపీ వంతు కర్ణాటక, తెలంగాణాలో వర్గీకరణ పేరుతో మందక్రిష్ణను వాడుకొని మాదిగలను మోసం చేసింది. అయితే ఏనాడు పాలక సమాజంగా ఎదగని మాల ఉపకులాలు, మాదిగలను దోపిడి చేశారనడం అవాస్తవం.

## రాజకీయ పరిష్కారం ఏమిటి?

దేశంలోని ప్రతి సమస్యను పరిష్కరించాల్సింది రాజకీయ పార్టీలే. ఎందుకంటే మనది రాజకీయ ప్రజాస్వామ్యం. అందుకే తెలంగాణ రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో రాష్ట్రాన్ని రాజ్యాంగ ప్రక్రియ అధికరణ '3' ద్వారా ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న కారణంగా సింపుల్ మెజార్టీ పార్లమెంట్లో హాజరైన ఎంపీలో ఒక్క ఓటు ఎక్కువ వస్తే రాష్ట్ర ఏర్పాటు జరిగింది. ప్రతిపక్ష పార్టీల మద్దతుతో ఆంధ్ర ప్రజలు, పార్టీలు వ్యతిరేకించినా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ ప్రజల ఉద్యమానికి తలొగ్గిన రాజకీయ పార్టీలు ఈ నిర్ణయాన్ని ఆమోదించారు. అయితే ప్రాంతీయ సమస్య అయిన షెడ్యూలు కులాల రిజర్వేషన్ వర్గీకరణను జాతీయ సమస్యగా మార్చిన అధినేత రాజకీయ పార్టీలు సమస్యను సింపుల్ గా పరిష్కరించే స్థితి నుంచి జఠిలం చేశారు. అతి చిన్న సమస్య అని నేనెందుకు అంటున్నానంటే ప్రపంచీకరణ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ అవుతున్న పరిస్థితుల్లో 90 శాతం విద్యా, ఉద్యోగ అవకాశాలు ప్రైవేట్ రంగంలో ఉన్నాయి. అందులో రిజర్వేషన్లు లేవు. కేవలం 10 శాతం ఉన్న ప్రభుత్వరంగ విద్యా సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు చాలా తక్కువ అందులో వర్గీకరణ ద్వారా మాది ఉపకులాలకు వచ్చే 'వాటా' మరింత స్వల్పం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాదిగల జనాభా తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత 6% నుండి 12% పెరిగింది. జస్టిస్ రామచంద్రరావు కమీషన్ ప్రకారం తెలుగు దేశం ప్రభుత్వ రిజర్వేషన్ల అమలు చేసింది మాదిగలకు కేవలం 7% ఫలితంగా 5% నష్టం జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో 6% మాలలకు నష్టం జరిగింది. అందుకే వర్గీకరణ వద్దన్నారు మాలలు. మాలాంటి తెలంగాణ ఉద్యమకారులం 2001లోనే ప్రాంతీయ వర్గీకరణ కావాలన్నాము.

**వర్గీకరణ చేస్తామన్న బీజేపీ ఎందుకు చేయలేకపోయింది?.**

100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని 20 సం॥రాల క్రితం ప్రకటించిన బీజేపీ 10 ఏండ్లుగా అధికారం లో ఉండి కూడా చేయకపోవడం చివరికి ఆర్డినెన్స్ తేవడం కూడా అసాధ్యం అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్సభలో ప్రకటించారు. రాజ్యసభలో 26072023న లిఖితపూర్వకంగా కేంద్ర, సామాజిక న్యాయశాఖ మంత్రి వర్గీకరణకు కేవలం 7 రాష్ట్రాలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయని మిగతా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని, అందుకే వర్గీకరణ చట్టం చేయడం లేదని చెప్పారు. ఇది ఇలా ఉంటే స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత హైద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో నవంబర్ 11, 2023న జరిగిన మాదిగ ఉపకులాల విశ్వరూప సభలో ప్రకటించారు. 10 ఏండ్ల సంపూర్ణ మెజార్టీతో అధికరణలో ఉన్నప్పటికీ వర్గీకరణ చేయలేక పోవడానికి రాజ్యాంగ పరంగా 341 సవరించాలంటే అసాధ్యం. అందుకే 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మార్పుతో పాటు వర్గీకరణ లాంటి జఠిలమైన సమస్యకు కూడా పరిష్కారం చేయొచ్చు అని బీజేపీ భావిస్తున్నట్లు ఉంది. అయితే చాలా సర్వేలు 230 సీట్లు కూడా బీజేపీకి ఈసారి రావు అని చెబుతున్నాయి. 303 సీట్లు సాధించినప్పుడు సాధ్యం కాని వర్గీకరణ 2024 జూన్ 4న ప్రకటించే ఫలితాల్లో ఒక వేళ బీజేపీకి 200 లోపు సీట్లు వస్తే మోదీ వర్గీకరణ ఎలా చేస్తారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న?

**ప్రాంతీయ వర్గీకరణే పరిష్కార మార్గం**

నేను 2001లోనే వ్రాసినట్లు వర్గీకరణ సమస్య జాతీయ సమస్య కాదు. అది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంపన్న మాల మాదిగల రాజకీయ పంచాయితీ. వారి పిల్లల విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాల కోసం మాత్రమే ఉపయోగపడే రాజ్యాంగ ప్రక్రియ. పేద మాల, మాదిగ ఉపకులాల కోసం పార్లమెంట్, రాజ్యసభలతో పని లేకుండా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమ ప్రాంత మధ్య విద్యా, ఉద్యోగ రంగాల్లో నెలకొన్న అసమానతలు తొలగించడానికి ఏర్పడిన ప్రత్యేక రాజ్యాంగ అధికరణ 371డి ప్రకారం జోనల్ పద్ధతిలో పరిష్కరించవచ్చు. రాష్ట్ర విభజన తర్వాత ఈ అధికరణ తొలగించబడలేదు. రెండు రాష్ట్రాల్లో పెరిగిన జిల్లాల జనాభా ప్రాతిపాదికన జోనల్ పద్ధతి అమలు అవుతున్నది. అందులోనే వర్గీకరణ అంశాన్ని జోడించి సంపన్న మాల మాదిగ ఉపకులాల రిజర్వేషన్ అయితేనే నేను ప్రతిపాదిస్తున్న ప్రాంతీయ వర్గీకరణ పేద మధ్య తరగతి వారికి 13 శాతం రిజర్వేషన్లు కల్పించి సంపన్నులో 2% కల్పించి రాష్ట్రపతి ఉత్తర్వులు సవరించి విద్యా, ఉద్యగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి. అంతే కాకుండా సంక్షేమ రంగం, రాజకీయ రంగంలో కూడా ఈ వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన వారిని పేదరికం నుంచి దూరం చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అప్పుడే బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఆశించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం నెరవేరుతుంది.



- ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్
మాజీ డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ లా "ఉస్మానియా & తెలంగాణ విశ్వ విద్యాలయం,
ఫోన్: 93901 19889

# మూల్యాంకనం విద్యార్థులకు నమ్మకాన్ని పెంచాలి



తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది విద్యార్థులు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ పరీక్షలను రాసిన క్రమంలో వాటిని మూల్యాంకనం చేసే అధ్యాపకుల నిర్లక్ష్యం వల్ల ఎందరో విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను సమగ్రంగా పరిశీలించి మూల్యాంకనం చేసి మార్కులు వేయాల్సిన అధ్యాపకులు కొందరు నిర్లక్ష్యంగా మూల్యాంకనం చేస్తుండడంతో ఎందరో విద్యార్థులు నష్టపోతున్నారు. మార్కులపై అనుమానం వచ్చిన విద్యార్థులు రీవాల్యుయేషన్ చేయించుకునే వెసులుబాటును ఎస్ఎస్సీ బోర్డు, ఇంటర్ బోర్డు ఇస్తున్న క్రమంలో రివాల్యుయేషన్ కు రీకౌంటింగ్ కు నిర్ణయించిన మొత్తాలను వసూలు చేస్తున్నారు. ఎస్ఎస్సీ బోర్డు, ఇంటర్ బోర్డు నిర్ణయించిన మొత్తాలను కట్టిన విద్యార్థుల జవాబు పత్రాలను రికౌంటింగ్ రీవాల్యుయేషన్ చేస్తున్నారు. రీకౌంటింగ్ లో వేసిన మార్కుల కూడికలను చూడగా రీవాల్యుయేషన్ లో రాసిన సమాధానాలకు తగిన విధంగా మార్కులు వేశారా లేదా అని పరిశీలన చేస్తున్నారు. రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ లో ఎక్కువ మందికి మార్కులు పెరగడం సాధారణంగా జరుగుతుంది. అంటే మొదటగా జవాబు పత్రాలను మూల్యాంకనం చేసిన అధ్యాపకుల నిర్లక్ష్యం వల్ల తప్పులు జరిగిన విషయాలు స్పష్టమవుతున్న విషయాలు కోకోల్లలు. తప్పులు జరుగుతున్న విషయంలో మూల్యాంకనం చేస్తున్న వారి నిర్లక్ష్యం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం విద్యార్థులను, తల్లి దండ్రులను మానసికంగా ఇబ్బందుల పాలు చేయడం, సున్నిత మనస్కులు ఐనా విద్యార్థులు మార్కులు సరిగ్గా రాలేదని ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుంది.

**రీవాల్యుయేషన్ ఇన్ని వేల దరఖాస్తులా..?**

అదే క్రమంలో రికౌంటింగ్, రివాల్యుయేషన్ నిర్ధారించిన డబ్బులు చెల్లించిన వారికి మాత్రమే జరుగుతుంది. డబ్బులు చెల్లించే వారి సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతుంది. అంటే మూల్యాంకనంపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అనుమానాలు పెరుగుతున్నాయనేది స్పష్టం అవుతుంది. రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ కు నిర్ధారించిన డబ్బులు చెల్లించి మూల్యాంకనం చేసుకున్నట్లయితే మార్కులు పెరిగిన పక్షంలో ముందుగా మూల్యాంకనం చేసిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్పష్టమవుతుంది. కాబట్టి రీకౌంటింగ్ కు రీవాల్యుయేషన్ కు చెల్లించిన డబ్బులను వాపసు చేస్తూ విద్యార్థులు చెల్లించిన మొత్తానికి పదిరెట్లు విద్యార్థికి ఎస్ఎస్సీ బోర్డు, ఇంటర్ బోర్డు తిరిగి చెల్లించాలి. రీకౌంటిగ్, రీవాల్యువేషన్ లో మార్కులు పెరిగినచో మూల్యాంకనం చేసిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని నిర్ధారణ అయినట్లే. నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో వారికి మూల్యాంకనం చేసే అవకాశాన్ని ఇవ్వరాదని విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు కోరుతున్నారు. రీకౌంటింగ్ లో రీవాల్యుయేషన్ లో మార్కులు పెరుగుతాయని నమ్మకంతో ఈ సంవత్సరం సుమారుగా ఇంటర్ బోర్డు కు 48 వేల మంది రివాల్యుయేషన్ కు, 2వేలు మంది రికౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారంటే జాబ్ పత్రాల మూల్యాంకనం విషయంలో విద్యార్థుల్లో అనుమానాలు ఏ స్థాయిలో ఉన్నాయో అంచనా వేయవచ్చు.

**పాలకులు, అధికారులు మేల్కోవాల్సిందే..**

ముఖ్యంగా విద్యార్థులకు 10వ తరగతి, ఇంటర్ మార్కులు వారి భవిష్యత్తుకు ఎంతో కీలకమైనవి ఉన్నత విద్యను అభ్యసించే క్రమంలో, ఉద్యోగాల నియామకంలో ఈ మార్కులు కీలకమైనవి. ఇంత కీలకమైన మార్కుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు వికాస సమితి డిమాండ్ చేస్తుంది. ఎస్ఎస్సీ బోర్డు, ఇంటర్ బోర్డు తీసుకునే చర్యలు విద్యార్థులకు తల్లిదండ్రులకు నమ్మకాన్ని పెంచే విధంగా ఉండాలని కోరుతున్నాము. ఎస్ఎస్సీ, ఇంటర్ బోర్డు అధికారులు జాబ్ పత్రాల మూల్యాంకనంలో కఠిన నియమ నిబంధనలను రూపొందించి, మూల్యాంకనంను ప్రక్షాళన చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని సమాచార హక్కు వికాస సమితి డిమాండ్ చేస్తుంది. విద్యార్థులు తల్లిదండ్రులు చేస్తున్న డిమాండ్లను, జరుగుతున్న సంఘటనను పాలకులు, అధికారులు దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు వికాస సమితి కోరుతుంది.



- డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి,
ఎంఏ, ఎంసీజే, ఎల్ఎల్బీ
సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు
ఫోన్ : 99496 49766



# వ్యవసాయం ఉద్యమంలా ముందుకు సాగాలి

### మే 29...రైతు బంధు చరణ్ సింగ్ వర్ధంతి సందర్భంగా

భారతదేశ ఐదవ ప్రధానమంత్రి, 'భారత దేశపు రైతుల విజేత' గా గుర్తింపు పొందిన చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దె, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంక్ ఋణాలు అందించే విధానము ప్రవేశ పెట్టబడింది. రైతుల గురించి, వ్యవసాయరంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వము చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించింది. చరణ్ సింగ్ మూడవ వర్ధంతి (1990, మే 29) సందర్భంగా భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిళ్లను విడుదల చేసింది.

దేశాన్ని అనుక్షణం అప్రమత్తతతో కంటికి రెప్పలా కాపాడే సైనికులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే అన్నదాతలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. ఈ ప్రాధాన్యతను గుర్తించే దివంగత మలి ప్రధాని జై జవాన్... జై కిసాన్ అని నినదించారు. రైతును దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు. రైతు అహర్నిశలు శ్రమిస్తే గాని మనకు తినడానికి తిండి దొరకదు. అయితే ఆరుగాలం కష్టపడినా, శ్రమకు ఫలితం లభిస్తుందనే నమ్మకం ఏనాడూ ఉండదు. లేదు. రైతులు అటు ప్రకృతి మీద ఆధారపడి జీవనం సాగించడం సర్వత్రా కనిపించేదే. అతివృష్టి, అనావృష్టి అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి తెస్తున్నాయి.

**దీనస్థితిలో రైతులు, అధ్వానస్థితిలో కౌలురైతులు**

ఒత్తిళ్లు, నష్టాలు, వ్యవసాయ పనుల చాకిరీకి తట్టుకోలేక చాలామంది రైతులు వ్యవసాయానికి స్వస్తి పలుకుతున్నారు. వేసిన పంటలకు సరిగా దిగుబడి రాక అప్పుల బాధలు భరించలేక, సరైన సమయంలో రుణమాఫీ కాక, దిక్కుతోచని స్థితిలో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కౌలు రైతులకైతే సొంత భూమి లేక, వ్యవసాయ రుణాలు రాక, ప్రభుత్వ సహాయానికి నోచుకోక, యాజమాని కాకపోవడం వల్ల ప్రైవేటు రుణ సాయం దొరకక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పంటలు పండిస్తే దళారులు రైతుల శ్రమను చౌకగా కొని ఎక్కువ రేట్లకు కొనుగోలు దార్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు కూలీగా, దళారులు సంపన్నులుగా అవుతున్నారు. పంటల విషయంలో రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత రైతులకు అవగాహన లేమికి కారణం అవుతోంది.

- రామకిష్టయ్య సంగనభట్ల
ఫోన్ : 9440595494

### గిట్టుబాటు ధర బాధ్యత ప్రభుత్వాలదే..

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు గత కాలంలో లాగా కాకుండా ప్రస్తుతం రైతులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాయి. రైతులకు ఆర్థిక సాయం అందిస్తూ, నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు బట్వాడా చేస్తున్నాయి. అయితే నకిలీ విత్తనాలు రాకుండా, గిట్టుబాటు ధర ఇవ్వాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వాలదే. సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి. రైతులు దళారీల బారిన పడకుండా చూడాలి. రైతును వివిధ రకాలుగా మోసం చేసే వారిపై కఠిన చర్యలు గైకొనాలి. ప్రభుత్వ చేయూత, ఆర్థిక సాయం, సబ్సిడీలు, రుణ మాఫీలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండి, గతంలో సాగునీటికి పడిన ఇబ్బందుల పరిస్థితి కొంత మెరుగుపడి, సేద్యానికి అవసరమయ్యే సాగు నీరు అధిక శాతం సరఫరా అవుతున్న వేళ... వ్యవసాయం ఉద్యమం రీతిలో ముందుకు సాగాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



# ఎమ్మెల్యేకు రైతుల కృతజ్ఞతలు

**వారం రోజులు కొనసాగనున్న జొన్నల కొనుగోలు కేంద్రం**

**విశ్వంభర, పూడూరు మే 28 :** మండల పరిధిలోని అంగడి చిట్టెంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సందర్శించారు. ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభమైన జొన్నల కొనుగోలు కేంద్రం నేటితో ముగిసింది. జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఇంకా వారం రోజులు కొనసాగించాలని స్థానిక రైతులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరగా ఎమ్మెల్యే కలెక్టర్ నారాయణరెడ్డి తో మాట్లాడి వారం రోజుల వరకు కొనుగోలు కేంద్రాన్ని పొడిగించడం జరిగింది. దీంతో రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్, మండల పీఏసీఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఆనంద్, చెన్నయ్య పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**విశ్వంభర, షాద్ నగర్ మే 28 :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. దాదాపు 16ఏళ్ల తరువాత 40 మంది పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలుసుకున్నారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూల మాలలు శాలువాలతో సత్కరించారు. తమ ఆశీస్సులతో విద్యార్థులందరూ.. ఉన్నత స్థాయిలను అధిరోహించి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, బాబురావు,భూపాల్ రెడ్డి, మధులతలు, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ, కృష్ణ, వెంకటేష్, శ్రీశైలం, వీరేష్, చంద్రశేఖర్, చందర్, సంతోష్, మోహన్, సందీప్ కుమార్, నాగేంద్ర, భీమేశ్వర్ రెడ్డి, కిషన్, శిరీష, అనూష, సరిత, లావణ్య, పరిమళ, స్వప్న, మాధవి, లక్ష్మి, ప్రమీల, సునీత, అర్షియ, శ్రీలత, ప్రసన్న, మమత, శివ లీల, మమత, అఖిల, సంతోష, అమృత తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం


- గ్రామంలో పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి

**విశ్వంభర, నారాయణఖేడ్ మే 28 :** పాఠశాలలు జూన్ 12 నుండి ప్రారంభం అవుతున్న దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరిక గణనీయంగా పెంచుకునేందుకు ఉపాధ్యాయులు నడుం బిగించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ప్రత్యేకంగా తయారు చేయించారు. ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ వారిని ఆకట్టుకునేందుకు సమయతమవుతున్నారు. మన గ్రామంలో ఉన్న మన ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి. 2024-25 విద్యా సంవత్సరానికి పాఠశాలలో పిల్లలను చేర్పించుటకు ఆహ్వానం. ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని చదువు. మీ డబ్బులు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర. ఇంగ్లీష్ మీడియం. కంప్యూటర్లు శిక్షణ ఇటీవలే కొత్తగా డిజిటల్ క్లాస్ కోసం టీవీలు కూడా మనకు వచ్చాయని కరపత్రంలో పేర్కొన్నారు. యూనిఫామ్ 2 జతలు, ఉచితం పాఠ్య పుస్తకాలు ఉచితం, నోట్‌బుక్‌లు, భోజనం ఉచితం. ఉదయం సాయం త్రం స్టడీ క్లాస్ ఉంటాయి. ట్రిబుల్ ఐటీ లో సీటు అవకాశాలు ముందు మనకే. ఆరోగ్యం కోసం ఆటలు. క్రీడల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంది. అమ్మలు క్యారేజీ పెట్టనవసరం లేదని ప్రధానోపాధ్యాయులు పేర్కొంటున్నారు.

### సతీష్ లాల్ అందేకార్‌కు రాయల్ ఫోటోగ్రఫీ

# సొసైటీ హాఫ్ గ్రేట్ బ్రిటన్ పురస్కారం

**విశ్వంభర హైదరాబాద్ మే 28:** హైదరాబాద్ కి చెందిన ఫోటోగ్రాఫర్ సతీష్ లాల్ అందేకార్ కు హానర్ పురస్కారం లభించింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 170 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ హాఫ్ గ్రేట్ బ్రిటన్ వారు అసోసియేట్ హానర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా సతీష్ లాల్ అందేకార్ మాట్లాడుతూ.. ప్రపంచ ఫోటోగ్రఫీ రంగంలో ఫోటోగ్రాఫర్లకు వారు అందిస్తున్న రెండవ అత్యున్నతమైపురస్కారం మన దేశం నుంచి లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానన్నారు. 10 సంవత్సరాలుగా ఒడిషా రాష్ట్రంలోని ఆలివ్ రిడ్లీ తాబేల్లు, వాటి జీవన విధానంపై, మానవ తప్పిదాలు వల్ల వాటికి జరుగుతున్న ముప్పుపై తాను చేసిన ఫోటో డాక్యుమెంటేషన్ చేసినట్లు తెలిపారు. ఆలివ్ రిడ్లీ తాబేళ్లను అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి అంతరించి పోయే జీవుల జాబితాలో చేర్చడం జరిగింది, ప్రకృతి విపత్తులు, ఈ జీవుల స్మగ్లింగ్ వల్ల ఇవి అంతరించి పోయే ప్రమాదంలో ఉన్నాయి. ఇలాంటి క్లిష్టమైన అంశంపై తీసిన ఫోటో డాక్యుమెంటరీకి ఈ



పురస్కారం లభించింది. ఈ పురస్కారం అందుకోవాలంటే.. ఏదైనా ఒక వైవిధ్యభరితమైన అంశంపై ఫోటో డాక్యుమెంటరీ చేయవలసి వస్తుంది, దాంతో పాటు ఫోటోగ్రఫీపై ఎంతో నైపుణ్యం, వారు నియమించిన నియమ నిబంధనలు పాటిస్తూ 15 ఫోటోలతో కూడిన ఒక డాక్యుమెంటేషన్ సమర్పించాలి. ఆ తరువాత ఫోటోగ్రఫీలో నిష్ణాతులైన జడ్జిలతో కూడిన ఆరుగురి బృందం ప్రతి ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించి అవన్నీ కూడా వాళ్ళ నియమ నిబంధనలకు అనుగుణంగా అవార్డును ప్రకటిస్తారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు

- సాయిబాబా బిర్యానీ సెంటర్ లో తనిఖీలు
- బిర్యానీ శ్యాంపిల్ సేకరణ..!
- వంటగది శుభ్రంగా లేకపోవడంతో కేసు నమోదు
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.!



**విశ్వంభర, షాద్ నగర్ మే 28:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ను రంగారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఉదయ్ కిరణ్ బృందం తనిఖీ అనంతరం వంట సామగ్రిని తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా బిర్యానీ శాంపిల్ని సేకరించి స్వాధీనం చేసుకున్నారు. వంట గది పరిశుభ్రంగా లేకపోవడంతో కేసు నమోదు చేశారు. కలుషిత ఆహారం తిని ఎనిమిది మందికి అస్వస్థత గురై శంషాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కథనాలను వెలుగులోకి తేవడంతో వెంటనే అధికారుల అధికార యంత్రాంగం స్పందించింది రంగంలోకి దిగిన అధికార బృందం సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ ను పూర్తిగా తనిఖీలు చేసి బిర్యాని నీ శ్యాంపిల్ తీసుకున్నారు. కలుషిత ఆహారంపై విచారణ జరిపి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు. ఇదే క్రమంలో అధికారులు ముందు బాధితులు తాము పడ్డ ఇబ్బందులు ఆస్పత్రి పాలైన సమస్యలను చెప్పుకున్నారు.

# ఊర్మిళారెడ్డి మొక్కను తీర్చిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** మహేశ్వరం ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి గెలిస్తే మొక్కులు చెల్లించుకుంటానని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు లిక్కీ ఊర్మిళ రెడ్డి యల్లమ్మ తల్లికి మొక్కుకుంది. ఆమె కోరిక ఫలించి సబిత ఎమ్మెల్యే కావడంతో మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో వెలిసిన సూర్యగిరి యల్లమ్మ తల్లిని సబితా ఇంద్రారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊర్మిళా రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవతను కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, సాజిద్, మహేందర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, భీమిడి జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

**ఎస్బీఐ జనరల్ సెక్యూరిటీ ఆఫీసర్ ఆనంద్ కుమార్ రాజ్**



**విశ్వంభర, నారాయణఖే మే 28:** బ్యాంక్ ఖాతాదారులు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్బీఐ జనరల్ సెక్యూరిటీ ఫీసర్ ఆనందకుమార్ రాజ్ అన్నారు. మంగళవారం పేట ఎసీబీఐ శాఖలో ఖాతాదారు లకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఖాతాదారులు తమ వ్యక్తి వివరాలపై గోప్యత పాటిస్తూ జాగ్రత్త పడాలని సూచించారు. చరవాణి ద్వారా ఎవరూ ఎలాంటి వివరాలు అడిగిన చెప్పకూడదని ఖాతాల నిర్వహణలో ఎలాంటి సమస్యలు వచ్చినా నేరుగా బ్యాంకు సిబ్బందిని కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అపరిచితులకు చరవాణిలు ఇవ్వడం, వాట్సాస్ లలో అనవసర లింక్ లు ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్రోస్త్ ద్వారా పూర్తి అవగాహన పొందాలని, సైబర్ మోసాలు ఎదురైనపుడు వెంటనే 1930 నంబర్ ను సంప్రదించి జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పేట ఎస్బీఐ మేనేజర్ కృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


# 'ఆకలి-రహిత ప్రపంచం' సాధన దిశగా మలబార్ గోల్డ్ కృషి




**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఆకలి రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు 51,000 మందికి పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి నిర్ణయించడం గొప్ప విషయమని గడ్డి అన్నారం కార్పొరేటర్ గడ్డం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలబార్ గ్రూప్ ప్రారంభించి కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి రహిత ప్రపంచం' కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారన్నారు. దిల్సుఖ్నగర్ స్టోర్ హెడ్ రదీష్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశామన్నారు. ఇకపై ఆ సంఖ్యను పెంచుతూ 51,000 పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం గల్ఫ్ దేశాల్లోని కొన్ని కేంద్రాలతో పాటు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 37 నగరాల్లో అమలు చేస్తున్నామని చెప్పారు.

## ఏఐ హెడ్‌ఫోన్‌తో వినాలనుకొన్నదే వింటారు

**విశ్వంభర, హైదరాబాద్ మే 28 :** ఏఐ హెడ్ ఫోన్ తో వినాలనుకొన్నదే వింటారు. ప్రస్తుతంశకం నడుస్తోంది. ప్రతీ గాడ్జెట్‌లోనూ ఏఐ సమ్మిళితం అవుతోంది. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ పరిశోధకులు ఏఐ హెడ్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. వందల మంది ఒకేసారి మాట్లాడుతున్నప్పటికీ.. మనం ఏం వినాలనుకొంటున్నామో.. అదే వినగలమని తెలిపారు. అలా వినడానికి ఎవరి మాటలైతే మీరు వినాలనుకుంటున్నారో ఆ వ్యక్తి వైపు చూసి, హెడ్‌ఫోన్‌పైనున్న బటన్ నొక్కితే సరిపోతుంది.





## బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి

**విశ్వంభర, మెట్పల్లి మే 28:** మండలం కేంద్రమైన మేడిపల్లిలో పేరుకు మాత్రమే బస్ స్టేషన్ ఉంది. బస్టాండ్ లోకి బస్సులు రావు, ఇటు కరీంనగర్ అటు నిజామాబాద్ వెళ్లవలసిన ఎక్స్ప్రెస్, ఆర్డినరీ బస్ స్టాప్ కూడా ఉంది. బస్టాండ్ లోకి వెళ్లకుండా బస్సులను మెయిన్ రోడ్డు పైనే ఆపుతున్నారని ప్రయాణికు వాపోతున్నారు. కొన్నిసార్లు ప్రయాణికులు ఉన్నా బస్సులు ఆపలేదని, ప్రయాణికులు ఎండాకాలం ఎండలో, వర్షాకాలం వానలో రోడ్డుపై బస్సుల కొరకు పడిగాపులు కాయల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండు లోపల కూరగాయలు పండ్లు అమ్మే వారి అక్రమణకు నిలయంగా మారింది రోడ్డుపై బస్సులు ఆపడం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని బస్సులను రోడ్లపై కాకుండా బస్టాండ్ లోకి వచ్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



## పిల్లల్ని ఎత్తుకెళ్తున్న ముఠా అరెస్ట్

**విశ్వంభర, మేడిపల్లి మే 28 :** మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీసులు మంగళవారం పిల్లలను ఎత్తుకు వెళుతున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఇటీవల మేడిపల్లి పరిధిలో ఓ చిన్నారిని అమ్ముతుండగా పోలీసులు పట్టుకోవడంతో ఈ ముఠా బాగోతం బయటపడింది. 16 మందిని పోలీసులు కాపాడారు. కాగా పీర్జాదిగూడలో రూ. 4.5లక్షలకు చిన్నారిని ఆర్ఎంపి శోభారాణి విక్రయించినట్లు పోలీసులు, సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు. ఆమెతో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు.



## విత్తన కొనుగోలుపై అవగాహన

**విశ్వంభర, దోమ మే 28:** మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామంలో మంగళవారం ఏడీఏ లక్ష్మి కుమారి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వానాకాలం సీజన్ ప్రారంభం అవుతుంది కనుక రైతులకు విత్తనాలు కొనేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె అవగాహన కల్పించారు. ఏడీఏ లక్ష్మి కుమారి మాట్లాడుతూ.. ప్రధానంగా లూజుగా విత్తనాలను కొనుగోలు చేయరాదని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తనా ప్యాకెట్ మరియు బిల్లును పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రంగా దాచుకోవాలని తెలిపారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు గుర్తింపులేని, తెలియని వ్యక్తుల దగ్గర కొనుగోలు చేయరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కావ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఓజోన్‌లో కార్డియో తొరాసిక్ ఆపరేషన్స్ థియేటర్ ప్రారంభం

**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఆర్కే పురంలోని ఓజోన్ ఆస్పత్రిలో కార్డియో తొరాసిక్ ఆపరేషన్స్ థియేటర్ ను ఓజోన్ ఆస్పత్రి చైర్మన్ సత్యసాయి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ మిస్ దీప్తిలు మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గుండె శస్త్ర చికిత్సలు చేసే సేవలు అందించే హాస్పిటల్స్ చాలా తక్కువగా ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఈ శస్త్ర చికిత్స కేవలం ఓజోన్ ఆసుపత్రిలోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. అందరికీ నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువకే అందించడమే ఓజోన ఆస్పత్రి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ పూజిత, డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, డా. మధుసూదన్ రెడ్డి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గోల్డ్ మెడలిస్ట్‌కు ఘన సన్మానం

**విశ్వంభర, ఆమనగల్లు మే 28 :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పట్టణానికి చెందిన కవిత భగవద్గీతలోని 700 శ్లోకాలను అవలీలగా కంఠస్థం చేసుకుని చూడకుండా చెప్పగలిగినందుకు దత్త పీఠం వారు కవిత సంపత్ కుమారుకు గోల్డ్ మెడల్ తో సత్కరించింది. ఈ సందర్భంగా కడ్తాల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ డీసీసీబీ డైరెక్టర్, ఉమ్మడి ఆమనగల్ పీఏసీఎస్ చైర్మన్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గంప వెంకటేష్ గుప్తా వారిని కండువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. కార్యక్రమంలో కడ్తాల్ మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు గంప శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రామగుప్తా, ఉపాధ్యక్షులు పద్మ నారాయణ, యువజన అధ్యక్షులు వీరేంద్ర గుప్తా, వెంకటయ్య గుప్తా, రాకేష్ తదితరులున్నారు.

## పాఠశాల మౌలిక వసతుల పరిశీలన



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) మే 28 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం మంగళవారం గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో మన ఊరు మనబడి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ మొదటి వారంలోపు పనులన్నీ పూర్తి కావాలని ముఖ్యంగా మౌలిక సదుపాయాలలో భాగంగా మరుగుదొడ్లు త్రాగునీరు విద్యుత్ సదు-పాయాలు, ముఖ్యమైన వసతులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గవ్వల మల్లేశం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గవ్వల అమరేందర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

## వీర సావర్కర్ జయంతి వేడుకలు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) మే 28 :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం బీజేపీ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో వీర సవర్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య మాట్లాడుతూ స్వాతంత్ర వీర దామోదర సావర్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అభినవ్ భారత్ సొసైటీ, ఫ్రీ ఇండియా సొసైటీ స్థాపకుడని, విప్లవ రాజకీయాలకు ఆధ్యుడు, హిందూ మహాసభ స్థాపకుడు, భారత ప్రధమ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచయిత, రాష్ట్రీ స్వయంసేవక్ సంఘ స్థాపనక ప్రేరకుడు, హిందీని జాతీయ భాష ప్రతిపాదకుడు, వేద సంస్కృతి ప్రచారకుడు, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, జక్క మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్, ప్రధాన కార్యదర్శిలు చేకూరి మల్లేశం, రాధారపు మల్లేశం, నాయకులు ముత్తినేని తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిరంజీవికి గోల్డెన్ వీసా

**విశ్వంభర, హైదరాబాద్ మే 28:** ఇటీవలే పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్న చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో మెగాస్టార్ చేరారు. దీంతో అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు.

## అక్కెనపల్లి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**విశ్వంభర, నార్కట్ పల్లి మే 28:** నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం అక్కినపల్లి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళ వారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరి నొకరు పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆడి పాడి స్టేజిపై సందడి చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు చదువు నేర్పిన గురువులను గౌరవిస్తూ ఘనంగా సన్మానించారు. అక్కెన పల్లి ఉన్నత పాఠశాలలో 30 సంవత్సరాల క్రితం విద్యను అభ్యసించిన విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని కట్ట లక్ష్మణ్, ఆకవరం శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ, వెంకట్ రెడ్డి జనార్ధన్, బిక్షం, అనంతరావు, విద్యార్థులు యాదగిరి, అనిల్ రెడ్డి ఆంజనేయులు, సులోచన, స్వరూపారాణి, ధనలక్ష్మి, లక్ష్మి, అరుణ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని నీటి శుద్ధి కేంద్రాలు



**విశ్వంభర, ఆమనగల్లు మే 28 :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో నీటి శుద్ధి కేంద్రాలు (వాటర్ ప్లాంట్) లు నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్, మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ తెలిపారు. నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి నీటిని తాగి మండల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. నీటిని శుద్ధిచేసి పంపిణీ చేయాలని కోరారు. నీటిని శుద్ధి చేయని కేంద్రా లపై చర్యలు తీసుకోవాలని, వారికి శిక్షణ ఇప్పించి సరైన విధంగా నీటి పంపిణీ జరిగే లా చూడాలని తలకొండపల్లి ఎంపీడీవో కు మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, పద్మ గణేష్, అరుణ్, రమేష్ పాల్గొన్నారు.

## పెళ్లి రోజు చావుకొచ్చింది..

### మండీ తిని ఎనిమిది మంది అస్వస్థత

**విశ్వంభర, షాద్ నగర్ మే 28:** వండుకోవడానికి టైమ్ లేదనో.. రుచికరమైన ఫుడ్ దొరుకుతుందనో బయట రెస్టారెంట్లు, హోటళ్లలో ఆహారం తిన్నారో.. ఇక అంతే సంగతులు అన్నట్టు తయారైంది పరిస్థితి. పరిశుభ్రతలేని కిచెన్‌లు, కల్తీ పదార్థాలు, నాణ్యత లేని ఆహార పదార్థాలు తిని అస్వస్థతకు గురవుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటననే రంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసింది. షాద్ నగర్ పరిధిలోని అప్పరెడ్డిగూడా గ్రామానికి చెందిన కావలి నరేందర్ తన పెళ్లిరోజు ఉందని మే నెల 22న బుధవారం రోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి మండి బిర్యానీ తిన్నారు. ఆ తర్వాత ఇంటికి చేరుకున్న క్రమంలో ఒకరి తర్వాత ఒకరికి వాంతులు విరేచనాలు అయ్యాయి. దీంతో కుటుంబసభ్యులంతా అస్వస్థతకు గురై. శంషాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. అయితే అప్పటికే నరేందర్‌కు రక్తపు వాంతులు విరేచనాలు కావడంతో ఐసీయూలో చేర్పించి చికిత్స అందించారు. ఆయనతోపాటు ఆయన భార్య మంగమ్మ



కుటుంబ సభ్యులు దీక్షిత, తన్విక, అనిరూద్, అభిలాష్, జ్యోష్నా, సాయి, శ్రీకర్ మొత్తం ఎనిమిది మందికి అస్వస్థత కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. కాగా, పెళ్లి రోజు చావుకొచ్చింది. హోటల్లో బిర్యానీకి అయ్యింది వెయ్యి.. కానీ ఆసుపత్రి బిల్లు మాత్రం లక్షల రూపాయిలైంది. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి హోటల్‌లో పరిశుభ్రత పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

## 10వ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**విశ్వంభర, హైదరాబాద్ మే 28:** జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిం చనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కృష్ణారావు తెలిపారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ కంపోజిట్ కోర్సును ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, సైన్స్ పార్ట్- 1 ఫిజికల్ సైన్స్‌ను, పార్ట్ 2 బయోలాజికల్ సైన్స్‌ను ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ పరీక్షలను వేర్వేరు రోజుల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 51,237 మంది హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఇందులో 31,625 మంది బాలురు, 19,612 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. టెన్త్ అడ్వాన్స్‌డ్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పరీక్షల కోసం 170 మంది చీఫ్ సూపరింటెం డెంట్లు,



170 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 1300 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించన్నుట్లు తెలిపారు. టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇప్పటికే పాఠశాలలకు పంపించడంతో పాటు www.bse.telanagana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

## మైసమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలు

**విశ్వంభర, రంగారెడ్డి మే 28:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలోని మైసమ్మ దేవాలయాన్ని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సందర్శించి, పూల మాలలు సమర్పించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేలతో పాటు కడ్తాల్ మండల జడ్పీటీసీ దశరథ్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## రాశి ఫలాలు



- మాధవశేషు స్వామి, వాస్తు, జ్యోతిష్యం పురోహిత్, సెల్: 9059308808

**26-05-2024 నుండి 01-06-2024 వరకు**

**మేష రాశి :** సామాన్యంగా ఉన్నది. ఆలోచనలు లేక కొంత అనిశ్చితిని కలిగి ఉంటారు. నిలకడలేని తనము ఎక్కువగా ఉండును. కుటుంబ ఆర్థిక విషయాలు చికాకు కల్గించును. నిదానంగా శుభంగా పూర్తి అగును. నిద్రలేమి అధికమగును.

**వృషభ రాశి :** వ్యాపారాభివృద్ధి కల్గును. శరీరం అలసటగా ఉండును. కుటుంబ విషయాలలో ఆర్థికంగా ఆలోచించి ముందుకు సాగుతారు. పుత్రా సంతానం అభివృద్ధి ఎక్కువగా ఉండును. ఈ వారం ఇతరులకు డబ్బు ఇవ్వరాదు. ఇచ్చినచో తిరిగిరావు.

**మిథున :** సానుకూలంగా ఉన్నది. కొత్త వ్యాపారం ప్రారంభానికి ఆలోచిస్తారు. భార్య ఆరోగ్యం మెరుగుపడును. ఆకస్మిక ప్రయాణం చేయుదురు. దాచిన విలువైన కాగితాలు, డబ్బులు మరచిపోగలరు. బంధు వర్గం వారితో జాగ్రత్త అవసరం. విరోధాలు ఉండును.

**కర్కాటక :** విశేష యోగవంతంగా ఉంది. తలచిన వెంటనే పనులు పూర్తగును. విదేశీ ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి యోగవంతంగా ఉండును. స్వంత ఆలోచనతో వ్యాపారం చేయుట మంచిది. శుభ వార్తలు వింటారు.

**సింహరాశి :** సామాన్యంగా ఉన్నదని చెప్పొచు. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. భార్య వలన మాట పట్టింపులు ఏర్పడును. అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడిననూ వారం చివరిలో శుభం కల్గును.

**కన్యారాశి :** అనుకూలంగా ఉన్నది. నూతన ప్రయత్నాలు ఫలించును. నిరుద్యోగులకు ఉద్యోగం ప్రాప్తించును. పుత్ర సంతానంతో ఆనందంగా కాలక్షేపం చేస్తారు. డబ్బు ఖర్చు అధికంగా ఉండును.

**తులరాశి :** ఏ విషయం ఎలా ఉన్ననూ ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ అవసరం. శారీరకంగా ఎక్కువ కష్టాన్ని కలిగి ఉందురు. సంతానం ద్వారా ధన నష్టం కల్గును. ఆర్థిక పరిస్థితి సామాన్యంగా ఉండును.

**వృశ్చికరాశి :** సామాన్యంగా ఉన్ననూ, అనుకున్న కోర్కెలు నెరవేరును. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడి సంతోషంగా ఉంటారు. కీర్తి ప్రతిష్ఠలు మేరుగుపడును. శారీరక శ్రమ అధికం కావటం వల్ల శిరో బాధలు ఏర్పడును.

**ధనుస్సురాశి :** గడ్డుకాలంగా ఉన్నది. కోరుకున్న పనులు అవ్వక తీవ్ర నిరాశతో ఉంటారు. ఏ పని చేసిననూ ఒకటికి మూడు సార్లు తిరగవలసి వస్తుంది. వాహనం నడపడంలో జాగ్రత్త అవసరం.

**మకరరాశి :** శ్రమకు తగిన ఫలితాన్ని సాధిస్తారు. స్నేహితులతో విరోధాలు, అకాల భోజనం, సోదర విరోధం, మాట విలువ తగ్గును. ఆర్థిక విషయాలు చికాకు కలిగిస్తాయి. కోర్టు వివాదం ఒక కొలిక్కి వస్తుంది.

**కుంభరాశి :** రాజయోగంగా ఉన్నది. వ్యాపారాభివృద్ధి చెందుతారు. చేసే కృషి ఫలిస్తుంది. ఆర్థిక విషయల్లో జాగ్రత్త అవసరం. కొంత చికాకుగా ఉన్ననూ వారం చివరి వరకు అన్ని పనులు పూర్తి అగును. సోదర, బంధు వర్గం వారికి విశేష సహకారం అందించగలరు.

**మీనరాశి :** విశేషంగా ఉన్నదని చెప్పొచ్చు. కార్య దీక్షతో అన్ని పనులు పూర్తి చేస్తారు. ద్రవ్యం నిల్వ చేస్తారు. స్నేహితులతో విహారయాత్రలు చేయుదురు. ఆర్థిక విషయాలలో సంతోషంగా ఉంటారు.



## గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలి

**విశ్వంభర, కల్వకుర్తి మే 28 :** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో గత మూడు రోజుల నుండి కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ -3 క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. మంగళవారం క్రికెట్ పోటీల ప్రాంగణాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేపీఎల్-3 క్రికెట్ పోటీలలో ఐక్యత ఫౌండేషన్ తరపున చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బహుమతులను సమకూర్చడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రీడల్లో రాణించాలని గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించారని క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. ఈ సందర్భంగా బహుమతులను సమకూర్చిన ఐక్యత ఫౌండేషన్ కు నిర్వాహకులు జహీర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, బాలరాజు, రాజశేఖర్, దళపతి గౌడ్ పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు

**విశ్వంభర, చింతపల్లి మే 28 :** రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఎంఆర్పీ ధర కంటే అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏవో పోలిశెట్టి శ్రావణ కుమారి హెచ్చరించారు. చింతపల్లి మండలంలోని అన్ని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆమె తనిఖీలు నిర్వహించారు. దుకాణాలకు సంబంధించిన లైసెన్స్, పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ఫర్టిలైజర్ దుకాణాదారులకు సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే వారి డీలర్ షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. విత్తన షాపుల డీలర్లు తమ షాపుల వద్ద పత్తి ప్యాకెట్ ధర 864 రూపాయలు తెలియజేసే విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. ప్రతి షాపులో విత్తనాల ధరల పట్టికలు, స్టాక్ కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలుచేసే సమయంలో తప్పకుండా రషీదు తీసుకోవాలని సూచించారు. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. లూజ్ పత్తి విత్తనాలు, లేబిల్ లేని విత్తనాలు అపరిచిత వ్యక్తుల వద్ద కొనుగోలు చేయరాదని రైతులకు సూచించారు. ఎవరైనా లూజ్ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నట్లైతే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు.



### టీమిండియా కోచ్ పదవికి

## మోడీ, అమిత్‌షా పేరుతో దరఖాస్తులు



**విశ్వంభర, ఢిల్లీ :** టీమిండియా కోచ్ పదవికి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా పేర్లతో ఫేక్ దరఖాస్తులు చేయడం చర్చనీయాం శమైంది. కొత్త కోచ్ కోసం బీసీసీఐ దరఖాస్తు లను ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్లు, రాజకీయ నాయ కుల పేర్లతో భారీ ఫేక్ దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. భారత క్రికెట్ జట్టు కోచ్ రాహు ల్ ద్రవిడ్ పదవీ కాలం త్వరలో ముగియ నుంది. కొత్త కోచ్ కోసం బీసీఐ అప్లికేషన్లను ఆహ్వానించగా మార్చి 27వ తేదీతో దరఖాస్తుల గడువు ముగిసింది. అయితే దాదాపు 3వేల వరకు దరఖాస్తులు రాగా ఇందులో మెజార్టీ దరఖాస్తులు ఫేక్ సమాచారంతో వచ్చినవిగా గుర్తించారు. అందులో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా పేర్లతో పాటు మాజీ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, సెహ్వాగ్, హర్భజన్ సింగ్ పేరిట దరఖాస్తులు వచ్చాయని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. వీటన్నింటినీ ఫేక్ దరఖా స్తులుగా తేల్చినట్లు స్పష్టం చేశారు. కోచ్ పదవికి దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా 30 టెస్టులతో పాటు 50 టెస్టులు ఆడి ఉండాలి. 60ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలని బీసీసీఐ షరతులు విధించింది. అయితే క్రికెట్ కోచ్‌పై ఆసక్తిగా ఉన్న క్రికెటర్ల పేర్లను మాత్రం బీసీసీఐ వెల్లడించలేదు. టీమిండియా కోచ్ రేసులో లక్ష్మణ్‌తో పాటు గౌతమ్ గంభీర్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై స్పష్టత రావాల్సివుంది.

# ఇంట్లోకి కుక్క వచ్చిందంటూ డయల్-100కు కాల్

**విశ్వంభర, హైదరాబాద్ :** ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే అప్రమత్తమై బాధితులను ఆదుకునేందుకు పోలీసు శాఖ 'డయల్-100'ను ఏర్పాటు చేసింది. అయితే, ప్రస్తుతం డయల్-100'ను కొంతమంది అపహాస్యం చేస్తున్నారు. తాజాగా, ఓ వ్యక్తి డయల్-100కు కాల్ చేశాడు. విషయం ఏంటని పోలీసులు ప్రశ్నించగా.. మీరైతే త్వరగా రండి అంటూ హడావుడిగా ఫోన్ పెట్టేశాడు. ఈ క్రమంలో ఏం జరిగిందోనని కాల్ చేసిన వ్యక్తి ఇంటికి పోలీసులు పరుగులు తీశారు. తీరా ఇంటికి వెళ్లాక అసలు విషయం బయటప డింది. కాల్ ఎందుకు చేశారని ఇంటి యజమానిని అడగ్గా.. ఇంట్లోకి కుక్క వచ్చిందంటూ సమాధానం చెప్పాడు. దీంతో పోలీసుల ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఈ క్రమంలో వారు ఇంటి యజమానిపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా ఇంట్లోకి కుక్క వస్తే.. బయటకు వెళ్లగొట్టాలి, లేకపోతే గేటు పెట్టుకోవాలి. అంతే కానీ డయల్-100 కాల్ చేస్తారా అంటూ వార్నింగ్ ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే, ఈ ఘటన ఎక్కడ జరిగిందో తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.



## సీఎం జగన్ పై రాళ్ల దాడి కేసులో నిందితుడికి బెయిల్

**విశ్వంభర, విజయవాడ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్‌పై విజయవాడలో రాయి దాడి జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఏ 1 నిందితుడిగా ఉన్న సతీష్ కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ. 50 వేల జరిమానాతో శని, ఆదివారాలలో పీఎస్‌లో సంతకం చేయాలని కండిషనల్ బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సతీష్... బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల విచారణ చేపట్టిన న్యాయ స్థానం తీర్పును రిజర్వ్ చేసి.. .తాజాగా మంగళవారం వెలువరించింది. గతంలో జగన్ పై కోడి కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు శ్రీనివాస్ కు సంవత్సరాల తరబడి బెయిల్ రాకపోగా...సతీష్ కు మాత్రం వెంటనే బెయిల్ దక్కడం తీవ్ర చర్చనీయాం శంగా మారింది.



### మానవ అక్రమ రవాణాపై ప్రభుత్వం దృష్టి సారించాలి

#### టీడీపీ అధినేత చంద్రబాబు

**విశ్వంభర, విజయవాడ :** రాష్ట్రంలో జరుగుతోన్న మానవ అక్రమ రవాణాపై ప్రభుత్వం దృష్టి సారిం చాలని టీడీపీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యు వకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాల ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏజెన్సీలు యువతను మోసం చేశాయన్నారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచారణలో బయటపడినట్లు తెలిపారు. బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభు త్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాక రమని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే బుల్లబ్బాయిరెడ్డి కన్నుమూత



**విశ్వంభర, పిఠాపురం :** కాకినాడ జిల్లా సంపర మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లబ్బాయి రెడ్డి కన్నుమూశారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ ఆయన స్వగ్రామం పిఠాపురం నియోజకవర్గం నాగులపల్లిలో తుదిశ్వాస విడిచారు. బుల్లబ్బాయిరెడ్డి రెండు సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. కాగా కాంగ్రెస్ హయాంలో ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. 2019లో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న జనసేన శ్రేణులు సంతాపం ప్రకటించారు. జిల్లా రాజకీయాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. బుల్లబ్బాయిరెడ్డి తొలుత వ్యాపార రంగంలో రాణించారు. అనంతరం రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. విద్యాసంస్థల ద్వారా ఆయన గుర్తింపు పొందారు. ఎమ్మెల్యే గానే కాకుండా ఏపీఎస్సార్టీసీకి రీజనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్మన్‌గా ఆయన పనిచేశారు. అనిశెట్టికి భార్య రత్నం, ఒక కొడుకు ఉన్నారు.

### విద్యార్థులకు తెలంగాణ

## ఆర్టీసీ అప్రెంటిస్‌షిప్

**విశ్వంభర, హైదరాబాద్ :** నిరుద్యోగ యువతకు తెలంగాణ టీజీఎస్‌ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. 8, 10వ తరగతి విద్యార్థులకు హైదరాబాద్, వరంగల్‌లోని ఐటీఐ కళాశాలల్లో వివిధ ట్రేడ్‌లలో ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థుల నుంచి సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హత కలిగిన విద్యార్థులు జూన్ 10 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చింది. నిరుద్యోగ యువతకు చక్కటి శిక్షణ, బంగారు భవిష్యత్ అందించడంతో పాటు తక్కువ వ్యవధిలో ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఐటీఐ కళాశాలలను సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. నిపుణులైన అధ్యాపకులతో పాటు అపార అనుభవంగల ఆర్టీసీ అధికారులచే తరగతులను నిర్వహిస్తోం దన్నారు. ఈ ట్రేడ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కోరుకున్న టీజీఎస్‌ఆర్టీసీ డిపోల్లో అప్రెంటిస్‌షిప్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మోటార్ మెకానిక్ వెహికిల్, మెకానిక్ డిజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో ప్రవేశాలు జరుగుతున్నాయని పేర్కొంది. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు హైదరాబాద్ ఐటీఐ కళాశాల ఫోన్ నంబర్లు 9100664452, 040-23450033, వరంగల్ ఐటీఐ కళాశాల ఫోన్ నంబర్లు 9849425319, 80081366115 సంప్రదించగలరని తెలిపింది. పూర్తి వివరాలకు https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడొచ్చు.



## నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**విశ్వంభర, ఆమనగల్లు, మే 28 :** కడ్తాల్ మండల కేంద్రంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గుర్లకుంట చెరువులో గల బోరుమోటారుల ద్వార, వివిధ కాలనీలలో ప్రజల అవసరాలకు సరఫరా చేసే బోరు మోటారులను, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, సిబ్బందితో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ ను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వర్షకాలంలో చెరువు నిండి, చెరువులోని బోర్ మోటారులు చెడిపోతే, మరమ్మత్తులు చేయడానికి దారి లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని కార్యదర్శి వివరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, చెరువులో గల బోరు మోటారుల వద్దకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయిస్తానని శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. అదే విధంగా చెరువులో బోరు మోటారుల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, ప్రజల నీటీ అవసరాలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్, మాజీ వార్డు సభ్యులు మల్లయ్య, బ్రహ్మాచారి తదితరులు ఉన్నారు.



# తెలుగు జాతి కీర్తి.. ఎన్టీఆర్



తెలుగు భాషకు, తెలుగు వారికి, తెలుగు సినిమాకు ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్. నటుడిగా ఎన్నో గొప్ప సినిమాలతో ప్రేక్షకులని అలరించి రాజకీయ నాయకుడిగా ప్రజాపాలన చేసి తెలుగు వారి గుండెల్లో నిలిచిపోయారు ఎన్టీఆర్. ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి, ఎప్పటికి తెలుగువారి గుండెల్లో నిలిచే ఉంటారు. నటుడిగానే కాదు.. తెలుగు దేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి చరిత్రలో నిలిచిపోయారు. ఏ పార్టీ నాయకుడైనా నేటికి ఎన్టీఆర్ పాలనను పొగడకుండా ఉండలేరు. మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ కు చేరుకుని పూలమాలలతో అంజలి ఘటించారు. నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురందేశ్వరి, నందమూరి కల్యాణ్ రామ్, జూనియర్ ఎన్టీఆర్, లక్ష్మీపార్వతి, మోత్కుపల్లి, ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్టీఆర్ ఘాట్‌కు వెళ్లి నివాళ్లు అర్పించగా.. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు ఎక్స్ ద్వారా తమ సందేశాన్ని తెలిపారు. ఎన్టీఆర్ గురించి ఏవరెమన్నాంటే..

- విశ్వంభర, నెట్‌వర్క్

## సినిమాల్లో, రాజకీయాల్లో ఆయన ఒక శక్తి

**బాలకృష్ణ**

నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఎన్నో సాధించి, ప్రజలకు ఎంతో చేసి, తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు. ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఎప్పటికి తెలుగువారు గుర్తుంచుకుంటారు. సినిమాల్లో, రాజకీయాల్లో ఆయన ఒక శక్తి.





## ఎన్టీఆర్‌కు 'భారతరత్న' ఇవ్వాలి

**చిరంజీవి**

'కొందరి కీర్తి అజరామరం.. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుని ఈరోజు గుర్తు చేసుకుంటున్నాను. ప్రజా జీవితంలో ఆయన చేసిన సేవలకు 'భారత రత్న' పురస్కారం సముచిత గౌరవమని భావిస్తున్నా. తెలుగు వారి ఈ చిరకాల కోరికను కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నా.

## ఎన్టీఆర్ భార్యను కావడం ఎన్నో జన్మల పుణ్యఫలం:

**లక్ష్మీపార్వతి**



తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు వారి గుండెల్లో నిలిచిపోయేలా ఆయన స్థిరమైన స్థానాన్ని సంపాదించారు. ఒక నటుడిగా, ఒక రాజకీయవేత్తగా మహోన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి ఎన్టీఆర్. భారతదేశంలో కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలన్నింటిని ఒక్క తాటిపైకి తీసుకువచ్చి, నేషనల్ ఫ్రంట్ కూటమిని స్థాపించి, దేశంలో తెలుగు జాతి గౌరవాన్ని ఇనుమడింపజేసిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు. ఆయన భార్యను కావడం నేను ఎన్నో జన్మలుగా చేసుకున్న పుణ్యఫలం.



## ఎన్టీఆర్... తెలుగుజాతి చిహ్నం

**సీఎం రేవంత్ రెడ్డి**



ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నటసార్వభౌముడిని సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ 'ఎన్టీఆర్... తెలుగుజాతి చిహ్నం' అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



ప్రముఖ చలనచిత్ర నటులు, నటరత్న, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రివర్యులు డా.నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని వారికి ఘననివాళులు అర్పిస్తున్నాను.

## చెరగని ముద్ర వేసిన ధీశాలి

**బండి సంజయ్**



తన నటనతో దేశ సినీ రంగంలో చెరగని ముద్ర వేసిన ధీశాలి.. ఏ పాత్రలోనైనా అవలీలగా పరకాయ ప్రవేశం చేసి ప్రజలను మెప్పించిన బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెలుగుతనానికి తేనియలద్దిన తేజోవిరాళి, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సుమాంజలి.

## ఎన్టీఆర్ నాకు దైవసమానులు

**ఎర్రబెల్లి దయాకరరావు**



ఎన్టీఆర్ నాకు దైవ సమానులు. రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన నేత. నేను మొదట నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిని. 25ఏళ్ల వయస్సుకే నాకు వరంగల్ జిల్లా పార్టీ పదవి ఎన్టీఆర్ ఇచ్చారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతో 26ఏళ్లకే నేను ఎమ్మెల్యేగా పోటీ చేశాను. ఎన్టీఆర్ తెలుగువారికి గర్వకారణం. పెన్షన్లు, కిలో రెండు రూపాయల బియ్యం పరిచయం చేసిందే ఎన్టీఆర్. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. ఆయనకు భారతరత్న ఇవ్వాలి.



## ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తాం

**దగ్గుబాటి పురందేశ్వరి**

రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్. ఎన్టీఆర్ తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసింది. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే సినీ, రాజకీయ రంగంలో ప్రభంజనం. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళతాం.

## మీ పాదం మోపక తెలుగు ధరిత్రి చిన్నబోతుంది : జూనియర్ ఎన్టీఆర్

**'మీ పాదం మోపక తెలుగు ధరిత్రి చిన్నబోతుంది. మీ రూపు కానక తెలుగు గుండె తల్లడిల్లిపోతుంది. పెద్ద మనసుతో ఈ ధరిత్రిని, ఈ గుండెను, మరొక్కసారి తాకిపో తాత సదా మీ ప్రేమకు బానిసను'.**

## ఎన్టీఆర్ ఒక శక్తి

**దగ్గుబాటి వెంకటేశ్వర్లు**

ఎన్టీఆర్ ఒక శక్తి. నవ శకానికి ఆరంభం ఆయన. ఎన్టీఆర్ అంటే నటనకు విశ్వవిద్యాలయం. కొందరికే పరిమితం అయిన రాజకీయాలను అందరు రాజకీయాల్లో రాణించగలరని నిరూపించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్. డాక్టర్లను, మేధావులను వివిధ వర్గాలవారిని రాజకీయాల్లోకి తీసుకొచ్చింది ఒక్క ఎన్టీఆర్. రాజకీయాల్లో మకుటంలేని మహారాజు ఎన్టీఆర్. విప్లవాత్మక మార్పులకు ఎన్టీఆర్ నాంది పలికారు.

## నేను ఎన్టీఆర్ అభిమానిని


**రఘురామ కృష్ణరాజు**

నాకు ఊహ తెలిసినప్పటి నుంచి నేను ఎన్టీఆర్ అభిమానిని. 1991 ప్రాంతంలో ఎన్టీఆర్ ను కలిసిన సందర్భం.. నా జీవితంలో మధురమైన క్షణాలు. ఎన్టీఆర్ మాదిరి మానవత్వం ఉన్న నేతలు శతాబ్దంలోనే లేరు. సంక్షేమ రంగానికి సృష్టికర్త ఎన్టీఆర్. రాజకీయాల్లో ఎన్టీఆర్ ది అతిపెద్ద స్థాయి. ఎన్టీఆర్ కు కేంద్రం భారతరత్న ఇచ్చి గౌరవిస్తోందన్న నమ్మకం ఉంది. అంబేద్కర్, పూలే మాదిరి ఎన్టీఆర్ జయంతిని రెండు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి.

# టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరే జట్లివే!

- జూన్ 2 నుంచి 29వ తేదీ వరకు 2024 టీ20 ప్రపంచకప్
- అమెరికా, వెస్టిండీస్ సంయుక్త ఆతిథ్యం
- టీ20 వరల్డ్‌కప్ సెమీస్ చేరే జట్లేవో అంచనా వేసిన స్టార్ స్పోర్ట్స్ ఎక్స్‌పర్ట్స్
- టీమిండియా కచ్చితంగా సెమీస్ చేరుతుందన్న ప్రతిఒక్క ఎక్స్‌పర్ట్
- భారత్‌తో పాటు ఆసీస్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, విండీస్, పాక్‌కు సెమీస్ అవకాశాలంటూ అంచనా

**విశ్వంభర, స్పోర్ట్స్ :** అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2024 టీ20 ప్రపంచకప్.. జూన్ 2 నుంచి 29వ తేదీ వరకు జరగనుంది. ఈ నేపథ్యంలో టీ20 వరల్డ్‌కప్ సెమీస్ చేరే జట్లేవో స్టార్ స్పోర్ట్స్ ఎక్స్‌పర్ట్స్ అంచనా వేశారు. టామ్ మూడీ, సునీల్ గవాస్కర్, మాథ్యూ హేడెన్, ఆరోన్ ఫించ్, పాల్ కాలింగ్‌వుడ్, బ్రియన్ లారా, అంబటి రాయుడు, క్రిస్ మోరిస్, మహ్మద్ కైఫ్, శ్రీశాంత్ తమ అభిప్రాయాలను వెల్లడించారు. వీరిలో ప్రతి ఒక్కరూ టీమిండియా సెమీస్ చేరుతుందని చెప్పడం విశేషం. అలాగే భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, వెస్టిండీస్, పాకిస్థాన్‌కు కూడా సెమీస్ అవకాశాలు అధికంగా ఉన్నాయని వారు తెలిపారు. ఈ ఎక్స్‌పర్ట్స్ తాలూకు అంచనాకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. దీంతో ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఫ్యాన్స్ కూడా తమ జట్లను అంచనా వేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.



ఇక ఈసారి ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు.. 5 గ్రూపులుగా విడిపోయి పోటీ పడనున్నాయి. టీమిండియా గ్రూప్‌ఏలో ఉంది. ఈ గ్రూపులో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, అమెరికా ఉన్నాయి. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో జూన్ 5వ తారీఖున ఆడనుంది. ఆ తర్వాత 9న దాయాది పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే తలపడనుంది. అనంతరం 12న అమెరికాతో (న్యూయార్క్), 15న కెనడాతో (ఫ్లోరిడా) తన తర్వాతి మ్యాచులు ఆడనుంది.

**టీ20 వరల్డ్ కప్‌కు భారత స్క్వాడ్:**
రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

**రిజర్వ్ ప్లేయర్లు:**
శుభ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్



# భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా

**బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు తలపడనున్న జట్లు**

**రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచులు ఆడనున్న జట్లు**

**షెడ్యూల్ ప్రకటించిన క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ)**


**విశ్వంభర, స్పోర్ట్స్ :**

ఈ ఏడాది చివర్లో టీమ్ఇండియా, ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తలపడనుంది. ఈ సిరీస్ కంటే ముందు భారత ఏ, ఆస్ట్రేలియా ఏ జట్లు రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచులు ఆడనున్నాయని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ రెండు మ్యాచ్‌లను మాకేలోని గ్రేట్ బారియర్ రీఫ్ ఎరీనాలో, ఎంసీజీలో నిర్వహించనున్నారు. మొదటి మ్యాచ్‌ను అక్టోబర్ 31 నవంబర్ 3 మధ్య, రెండో మ్యాచ్ నవంబర్ 7 - 10 వరకు జరగనుంది. ఈ రెండు మ్యాచుల వల్ల టెస్టు సిరీస్‌లో ఎంపిక చేసే ఆటగాళ్లను ఇందులో పరీక్షించే అవకాశం ఇరు జట్లకు ఉంటుందని సీఏ హెడ్ పీటర్ రోచ్ తెలిపారు.

**ఐదు టెస్టులు..**
బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత జట్టు ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. నవంబర్ 22 నుంచి జనవరి 7 వరకు పెర్త్ స్టేడియం, అడిలైడ్ ఓవల్, గబ్బా, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లలో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌కు ముందు టీమ్ఇండియా డబ్ల్యూఏసీఏ గ్రౌండ్‌లో మూడు రోజుల ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్‌ను ఆడనుంది. కాగా.. 2017 నుంచి ఆస్ట్రేలియా జట్టు ఇప్పటి వరకు ఒక్కసారి కూడా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గెలుచుకోలేదు. 201819, 2020 21 సీజన్లలో జరిగిన సిరీస్‌లను టీమ్ఇండియా విజయం సాధించింది. ఈ సారి కూడా గెలిచి వరుసగా మూడు సార్లు ట్రోఫీని అందుకున్న జట్టుగా నిలవాలని భారత జట్టు అభిమానులు కోరుకుంటున్నారు.

## యువతి రచ్చ...

# కేకేఆర్ కప్పు గెలిచిందని బట్టలు విప్పేసింది!



**విశ్వంభర, స్పోర్ట్స్ :** ఐపీఎల్ 2024 ఫైనల్‌లో కేకేఆర్ కప్పు గెలిస్తే తాను బ్రా విప్పేసి ఫొటోలు పోస్టు చేస్తానంటూ ఓ లేడీ ఫ్యాన్ ఛాలెంజ్ చేసింది. తీరా కప్పు గెలవడంతో ఛాలెంజ్ నిరూపించుకోవాలని.. నెటిజన్లు పోస్టులు చేయడంతో స్పందించి బ్రా వేసుకోకుండా, టాప్ వేసుకుని పోస్టు చేసింది. ట్విస్ట్ ఏంటంటే.. ఆ ఫొటోలు ఆమెవి కావని, గూగుల్ నుంచి ఎవరివో డౌన్‌లోడ్ చేసుకుని మార్ఫింగ్ చేసి వాటినే పోస్టు చేసినట్లు తేలడంతో నెటిజన్లు షాక్ అవుతున్నారు. కాగా, ఐపీఎల్ 2024 ట్రోఫీని కోల్‌కతా నైట్‌రైడర్స్ గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ జట్టుకు సినీ, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇక నెట్టింట ఈ టీమ్కు శుభాకాంక్షల వర్షం కురుస్తోంది. #IPL2024ChampionkKR హ్యాష్ ట్యాగ్ నెట్టింట ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. అయితే ఈ జట్టుకు దాదాపు పదేళ్ల తర్వాత ఈ ఘనవిజయం దక్కింది. ఇందులో ఈ జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్‌ది కీలక పాత్ర. ఆటగాళ్లతో పాటు క్రీడా ప్రముఖులూ అదే చెబుతున్నారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com